ప్రజాశక్తి
గురువారం 15 డిసెంబర్ 2022 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా

ఖాళీలు ఎక్కడ?

- అందుబాటులోకి రాని ఉపాధ్యాయ బదిలీల జాబితా
- ఆన్‌లైన్ ఆప్షన్‌కు మూడు రోజులే ఉపాధ్యాయులకు గడువు పొడిగించాలంటున్న ఉపాధ్యాయ సంఘాలు
- ఉమ్మడి కష్ణాజిల్లాలో 8 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులు 3 వేలమంది
- విలీన ఎయిడెడ్ ఉపాధ్యాయుల సర్వీసుపై గందరగోళం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి: ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన పక్రియలో తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోగా రేషనలైజేషన్, ఖాళీ పోస్టులు వివరాల ఉపాధ్యాయులకు అందుబాటులోకి రాలేదు. ఈనెల 12, 13 తేదీల్లో వెబ్‌సైట్‌లో ఖాళీల వివరాలు ప్రకటిస్తామని ప్రభుత్వం చెప్పినా ఆచరణకు నోచుకోలేదు. బుధవారం రాత్రి పొద్దుపోయే వరకు కూడా ఖాళీల జాబితాల తయారీకి విద్యాశాఖ అధికారులు పూర్తి చేయలేకపోయారు. ఉమ్మడి కృష్ణాజిల్లా ప్రాతిపదికన బదిలీలు జరుగుతున్న నేపథ్యంలో అన్ని మండలాల నుంచి ఖాళీలు వివరాలు సేకరించడంలో ఆలస్యం అవుతోంది. దీంతో బదిలీలకు దరఖాస్తు చేసుకునే గడువులో ఒకరోజు వథా అయ్యింది. ఖాళీల జాబితా ప్రకటిస్తే గాని బదిలీ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం లేదు. ఈ నేపథ్యంలోనే పారదర్శకంగా బదిలీల పక్రియ నిర్వహించేందుకు వీలుగా షెడ్యూల్ గడువు పొడిగించాలని ఉపాధ్యాయ సంఘాలు నేతలు కోరుతున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 10,563 మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలు సర్వీస్ దాటిన వారు 3 వేలమంది ఉంటారని అంచనా. అలాగే జీరో సర్వీస్ ఉన్న బదిలీకి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించడంతో 6 వేల మంది ఉపాధ్యాయులు బదిలీకి దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ అంచనా. గురువారం నాటికన్నా వెబ్ సైట్‌లో ఖాళీలు వివరాలు ప్రకటిస్తే దరఖాస్తు చేసుకోవడానికి మూడు రోజులు మాత్రమే గడువుంటుంది. ఈనెల 18 నుంచి 19వ తేదీ వరకు బదిలీల దరఖాస్తుల పరిశీలన, 20 నుంచి 22 వరకు సీనియారిటీ జాబితాల ప్రదర్శన, అభ్యంతరాలు అప్‌లోడు చేయడం, 23, 24 తేదీల్లో అభ్యంతరాల పరిశీలన, 26న ఫైనల్ (మిగతా 6లో)

బదిలీల షెడ్యూల్ గడువు పెంచాలి

జె. లెనిన్‌బాబు, యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి

బదిలీలకు సంబంధించి విద్యాశాఖ ముందస్తుగా సమగ్ర సమాచారం ఇవ్వాలి. షెడ్యుల్ మొదలైనప్పటికి సమాచారం ఇవ్వలేదు. బదిలీలు పారదర్శకంగా జరగుతాయా? అని ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. జివో 187లో అసంబద్ధ విధానాలున్నాయి. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ప్రభుత్వం సరవణ చేయాలి. పోస్టులు బ్లాక్ చేయడంతో సీనియర్ ఉపాధ్యాయులకు నష్టం జరిగే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో బదిలీల షెడ్యూల్‌లో మార్పు చేయాలి. గడువు పెంచాలి.

నేటి నుండి భవానీ దీక్షల విరమణ

- ఏడు లక్షల మంది వస్తారని అంచనా
- 20 లక్షల లడ్డూలు సిద్ధం
- మూడు హోమగుండాలు ఏర్పాటు

ప్రజాశక్తి-వన్‌టౌన్: భవానీ దీక్షల విరమణ మహోత్సవాలు 15 నుండి 19వ తేదీ వరకు ఐదు రోజుల పాటు జరగనున్నాయి. ఇతర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో యాత్రికులు వచ్చే అవకాశం ఉన్నందున దుర్గగుడి అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. భవానీ దీక్షల మాల విరమణకు వచ్చే వారు దుర్గగుడి టోల్‌గేట్ నుండి గిరి ప్రదక్షిణ ప్రారంభించి కుమ్మరిపాలెం, విద్యాధరపురం, కబేళా రోడ్డు మీదుగా మిల్క్ ప్రాజెక్ట్, చిట్టినగర్, బ్రాహ్మణ వీధి గుండా అమ్మవారి దేవాలయానికి చేరుకుంటారు. దసరా ఉత్సవాల తరహాలో వినాయకుని గుడి వద్ద నుండి కొండపై వరకు క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఏడు లక్షల మంది గిరిప్రదక్షిణ చేసుకుని అమ్మవారిని దర్శించుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. యాత్రికుల కోసం సుమారు 20 లక్షల వరకు లడ్డూలు సిద్ధం చేశారు. పది లడ్డు కౌంటర్లు, షవర్ బాత్‌లు, మూడు షిఫ్టుల్లో పని చేసేలా కేశఖండనశాలల వద్ద క్షురకులను అందుబాటులో ఉంచారు. భవానీ దీక్షల విరమణ ఉత్సవాల నిర్వహణకు సుమారు మూడు వేల మంది పోలీసు సిబ్బంది పని చేయనున్నారు. మొదటి రోజు గురువారం ఉదయం ఆరు గంటలకు అమ్మవారి దర్శనం ప్రారంభించిన అనంతరం 6.30 గంటలకు హోమగుండముల అగ్ని ప్రతిష్ఠాపన జరుగుతుంది. ప్రతిరోజూ ఉదయం 3 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు దుర్గమ్మ దర్శనం కల్పిస్తారు. 19వ తేదీ ఉదయం 10 గంటలకు మహాపూర్ణహుతితో భవానీ దీక్షల విరమణ కార్యక్రమం ముగుస్తుంది. కనకదుర్గమ్మను దర్శించుకునేందుకు బుధవారం భవానీలు అమ్మవారి దేవాలయానికి తరలివచ్చారు. భవానీల మాల విరమణ ముందు రోజు కొంతమంది భవానీలు నగరానికి చేరుకుని గిరిప్రదక్షిణ చేసుకుని అమ్మవారి మొక్కులు తీర్చుకున్నారు.

ఉద్యమాల వేగుచుక్క సిఐటియు

- నేడు, రేపు ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ
- వన్‌టౌన్ పంజా సెంటర్ నుంచి ర్యాలీ
- జెండా చెట్టు సెంటర్‌లో బహిరంగ సభ

మహాసభకు పూర్తయిన ఏర్పాట్లు

ప్రజాశక్తి-విజయవాడ, భవానీపురం

ఉద్యోగ, కార్మికుల హక్కులు, వారి సంక్షేమ పథకాల సాధన కోసం ఉద్యమాలకు వేగుచుక్కగా సిఐటియు గడిచిన మూడేళ్ల కాలంలో జిల్లాలో అనేక పోరాటాలు నిర్వహించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగ, కార్మిక వ్యతిరేక విధానాలు, భారాలకు వ్యతిరేకంగా నిరంతరం ఉద్యమించింది. అనేక ఫలితాలు సాధించింది. పని గంటల దగ్గర నుంచి పని భారం, పని భద్రత, వేతనాలు పెంపు, పని ప్రదేశాల్లో మహిళా కార్మికులపై వేధింపులకు వ్యతిరేకంగా సిఐటియు ఉద్యోగ, కార్మికులకు అండగా నిలిచింది. గ్రాట్యూటీ, పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని, సంక్షేమ పథకాల అమలు, కార్మికులకు ఇళ్లస్థలాలు మంజూరు చేయాలని, పోలీసుల, ట్రాన్స్‌పోర్టు అధికారుల వేధింపులను నిలుపుదల చేయాలని ఉద్యోగ, కార్మికులకు అండగా నిలిచిన సిఐటియు వాటి సాధన కోసం రాజీలేని పోరాటాలు జరిపింది. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును కొనసాగించడంతో పాటు వారికి సంబంధించి దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ విజయవాడ నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఇటీవల కాలంలో కార్మికులకు అండగా నిలిచింది. విజయవాడ నగరంలో పెద్ద సంఖ్యలో ఉన్న వీధి హాకర్స్‌కు గుర్తింపు కార్డులు, రుణ సదుపాయం కోసం సిఐటియు వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహించింది. ముఠా ఆటోలపై అధిక ఫెనాల్టీలకు వ్యతిరేకంగా, ఆటో-ట్రాన్స్‌పోర్టు కార్మికులపై (మిగతా 6లో)

నేడు ఎన్‌టిఆర్ జిల్లా మహాసభ

ఈ నేపథ్యంలో సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా 11వ మహాసభ గురువారం నుంచి రెండు రోజుల పాటు విజయవాడ వన్‌టౌన్‌లోని సిహెచ్ శ్రీలక్ష్మీనగర్, ఎస్ఎం సుభాని ప్రాంగణం (మాడపాటి క్లబ్)లో జరుగనున్నాయి. మహాసభ ప్రారంభం రోజు ఉదయం 9.30 గంటలకు వన్‌టౌన్ పంజా సెంటర్ నుంచి జెండా చెట్టు వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం అక్కడ బహిరంగ సభ జరుగుతుంది. సభకు ముఖ్యఅతిధులుగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి అజయ్‌కుమార్, శ్రామిక మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ కె ధనలక్ష్మి, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డివి కృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ పాల్గోనున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -తిరువూరు : నియోజకవర్గంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని 100 రోజులు పూర్తి చేసుకుని బుధవారం తిరువూరు పట్టణానికి వచ్చిన ఎమ్మెల్యే కొక్కిలిగ డ్డ రక్షణనిధికి వైసిపి నాయకులు, కా ర్యకర్తలు ఘనంగా స్వాగతం పలికా రు. ఈసందర్భంగా 100 రోజుల వేడుక నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈసంద ర్భంగా ఎమ్మెల్యే ప్రసంగిస్తూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలకు కుల, మత, ప్రాంత,రాజకీయ పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందచే స్తున్నామన్నారు. నియోజక వర్గంలోని 77 సచివాలయాలకు గాను ఈ వంద రోజుల్లో 42 సచివాలయాల పరిధిలోని 9,500 కుటుంబాలను స్వయంగా కలి సినట్లు తెలిపారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ ఆశీస్సులతో, ప్రజల ఆ దరణతో హ్యాట్రిక్ విజయం సాధించి తిరువూరు నియోజకవర్గాన్ని వందల కోట్ల రూపాయలతో మరింతగా అభి వద్ధి చేస్తానని హామీయిచ్చారు. అనంతరం 10, 11 వార్డుల్లో విస్తతంగా గడప గడపకు కార్యమాన్ని అట్టహాసం గా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ శీలం నాగనర్సిరెడ్డి, మాజీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, జెడ్పిటిసి లు యరమల రామచంద్రారెడ్డి, భీమిరె డ్డి లోకేశ్వరరెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొ రేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి, నగర పంచాయతీ ఛైర్పర్సన్ గత్తం కస్తూరి భాయి, వైస్ ఛైర్పర్సన్లు వెలు గోటి విజయలక్ష్మి పాల్గొన్నారు

కరపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే రక్షణనిధి

టిప్పర్ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి-గంపలగూడెం : గంపలగూడెం-విజయవాడ వెళ్ళు రహదారిలో గల ఐఓసీపెట్రోల్ బంకు వద్ద టిప్పర్ తగిలి ఒక వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన బుధవారం జరిగింది. మండలంలో అనుములంక గ్రామానికి చెందిన మిరియాల పెద్ద కష్ణ (65)గంపలగూడెం నుండి వెళుతూ తన టీవీఎస్ కు పెట్రోల్ కొట్టించుకొని రోడ్ ఎక్కిన నేపథ్యంలో గంపలగూడెం నుండి వినగడప వద్దకు వేగంగా వెళుతున్న టిప్పర్ తగలడంతో అక్కడికక్కడే కష్ణయ్య మతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రికి పంపారు. మతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నారు.

గొర్రెల అపహరణ

ప్రజాశక్తి- జగ్గయ్యపేట : లక్ష రూపాయలు విలువ చేసే గొర్రెలను అపహరించిన సంఘటన మండలంలోని బూదవాడ గ్రామంలో బుధవారం తెల్లవారుజామున జరిగింది. గ్రామానికి చెందిన పల్లపాటి వెంకటేశ్వర్లు (బక్కయ్య) గొర్రెలు దొడ్డిలో దొంగలు పడి లక్ష రూపాయలు విలువ చేసే రెండు గొర్రెలు, ఒక పొట్టేలను దొంగతనం చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనిచేయడం లేకపోవటంతో దొంగలు తపిచ్చుకున్నారనీ గ్రామస్తులు తెలిపారు.

దిష్టిబొమ్మల దహనం

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు ఎంపీడీవో కార్యాలయం ముందు ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ల దిష్టిబొమ్మలను వీరులపాడు గ్రామస్తులు బుధవారం దగ్ధం చేశారు. మంగళవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో జుజ్జూరు గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించడంతో. వీరులపాడు గ్రామ ప్రజలు నిరసన వ్యక్తం చేశారు. వీరులపాడు పోలీసులు ఆందోళన జరుగుతున్న ప్రదేశాన్ని చేరుకొని ఆందోళనకారులను చెదరగొట్టారు.

వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు

ప్రజాశక్తి - గంపలగూడెం

లిడ్ క్యాప్ డైరెక్టర్ కోనేరు సత్యప్రియ గంపలగూడెం మండలంలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. అందులో భాగంగా మండలంలోని ఉమ్మడి దేవరపల్లి గ్రామంలో గల చర్చి వద్ద వద్దులు, వితంతువులకు, 150 మందికి దుప్పట్లు అందజేశారు. గుండె జబ్బుతో బాధపడుతున్న ఓ మహిళకు ఆర్థిక సాయం అందించారు. అనంతరం అక్కడ జరిగిన సెమీ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం నెమలి శ్రీ వేణుగోపాల స్వామివారి ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పురాహిత బందం ప్రత్యేక పూజలు చేసి స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఉమ్మడి దేవరపల్లి సర్పంచ్ తోట వెంకటప్రసాద్, నెమలి ఆలయ చైర్మన్ కావూరి శశిరేఖ, సారగుడి సుధీర్, చర్చి పాస్టర్ చలపతి తదితరులు పాల్గొన్నారు

గురుకులంలో పరిశీలన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రంగాపురం బి.ఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాలను ప్రజాసంఘాల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పరిశీలించారు. ఈ విద్యాలయంలో విద్యార్థునులకు అందజేస్తున్న మెనూ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల క్రితం ఇచ్చిన మెస్ చార్జీలు ప్రకారం అందజేస్తున్న ఆహారం పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. విద్యార్థునులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు కష్ణారెడ్డి, ఫ్రెండ్స్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు విజయ్ కుమార్ చాట్ల తదితరులు పాల్గొన్నారు.

భోజనం పరిశీలిస్తున్న దృశ్యం

జిల్లాస్థాయి చెకుముకిలో 'నాగార్జున' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఎన్‌టిఆర్ జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు 2022 పోటీల్లో కొండపల్లి నాగార్జున ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ఈ నెల 11న భవానీపురం నేతాజీ హైస్కూల్‌లో జరిగిన జిల్లాస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచినట్లు నాగార్జున ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు సర్దార్ సాహెబ్ తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులు ఎస్‌కె అబ్దుల్ సమద్ (10వ తరగతి) ఎల్ శ్రీరామ్‌కుమార్ (9వ తరగతి) ఎస్‌డిముస్తారీ నీలోఫర్ (8వ తరగత) లను బుధవారం హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభలో జెవివి కొండపల్లి శాఖ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్ర మంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు పెట్ల కామేశ్వరరావు కొండపల్లి ఉపాధ్యక్షులు ఎస్‌డి మస్తాన్‌వలీ పాల్గొన్నారు.

ఏర్పాట్లు పరిశీలిస్తున్న టిడిపి నాయకులు

నేటి నుంచి ఎడ్లబండి లాగుడు పోటీలు

ప్రజాశక్తి-నందిగామ : మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా నందిగామలో నిర్వహించనున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి పశు బలప్రదర్శన బండలాగుడు పోటీలను విజయవంతం చేయాలని నందిగామ మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. నందిగామ పట్టణం చందాపురం బైపాస్ రోడ్డు రిషితేజ స్కూల్ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలలో భాగంగా మాజీ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ఆధ్వర్యంలో ఈ నెల 15 నుండి నుండి 20వ తేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి ఒంగోలు జాతి పశు బలప్రదర్శన, బండలాగుడు పోటీల ప్రదేశాన్ని బుధవారం స్థానిక తెదేపా నాయకులతో కలిసి ఆమె పరిశీలించారు. అనంతరం తంగిరాల సౌమ్య మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్సవాలలో భాగంగా జాతీయస్థాయిలో ఒంగోలు జాతి పశు బలప్రదర్శన బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో టిడిపి నందిగామ మండల అధ్యక్షులు వీరంకి వీరాస్వామి, టిడిపి నాయకులు ఏపూరి నాగేశ్వరరావు, వైఎస్ బాబు, మునగచర్ల సర్పంచ్ పొంగు లూరి నరసింహయ్య, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు ఎండిఓ కార్యాలయంలో పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ అభివద్ధి ప్రణాళిక (2023-2024) శిక్షణ కార్యక్రమాన్ని శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట మండలంలోని గౌరవరం, పోచంపల్లి, గండ్రాయి, జయంతిపురం, ధర్మవర ప్పాడు తండా గ్రామాల సర్పంచులు, సచివాలయ సిబ్బందితో ఆయా గ్రామాల అభివద్ధి పనులు పై చర్చించినట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి, ప్రాదేశిక లక్ష్యాలు, ప్రభుత్వ పనితీరు పంచాయతీరాజ్ వ్యవస్థలో ప్రణాళికల రూపకల్పన పై పూర్తి శిక్షణ సమాచారం అందించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ శిక్షణా తరగతులను నిర్వహించాలని తెలిపారు. దానిలో భాగంగా గ్రామాల అభివద్ధిలో ముఖ్యమైనటువంటి హౌసింగ్, నాడు నేడు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల నిర్మాణము తదితర అభివద్ధి పనులకు సంబంధించిన వివరాలను సచివాలయ సిబ్బంది ద్వారా అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ యార్డు చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, జయంతి పురం గ్రామ సర్పంచ్ లాహొరి నరసింహారావు, మండల సమైక్య అధ్యక్షురాలు శ్యామల, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉదయభాను

ఉపాధ్యాయులను నియమించాలని వినతి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

ఇబ్రహీంపట్నం మండలం దాములూరు గ్రామంలో ఉన్న ఉర్దూ పాఠశాలలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం ఉపాధ్యాయులను కేటాయించాలని జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఇ బ్రహీంటప్నం మండల జనసేన పార్టీ అధ్యక్షులు పోలిశెట్టి తేజ మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తేజ మాట్లాడుతూ దాము లూరులోని ఉర్దూ పాఠశాలలో 34 మంది ముస్లిం విద్యార్థులతో పాటుగా 97 మంది ఇతర సామాజిక వర్గాలకు చెందిన తెలుగు విద్యార్థులు ఉన్నారన్నారు. తెలుగు అభ్యసించే విద్యార్థులకు కూడా ఉర్దూకు సంబంధించిన సబ్జెక్టులను బోధించడం వలన విద్యార్థులకు పాఠాలు అర్థం కాకపోవడంతో చదువులో వెనుకబడు తున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం చదవాలనుకున్న విద్యార్థులకు ప్రత్యేక టీచర్లను ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. జనసేన పార్టీ దాములూరు గ్రామ అధ్యక్షులు పంది శ్రీనివాస్ జనసేన పార్టీ స్థానిక నాయకులు చిట్టిబాబు గణేష్ వినయ్ అజయ్ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దఆవుటపల్లి వద్ద తప్పిన రైలు ప్రమాదం

ప్రజాశక్తి-గన్నవరం

కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం పెద్ద అవుటుపల్లి రైల్వే ట్రాక్ దగ్గర పెను ప్రమాదం తప్పిన సంఘటన బుధవారం రాత్రి 6.30 గంటల సమయంలో చోటు చేసుకుంది.పామాయిల్‌లోడుతో ఉన్న ట్రాక్టర్ ట్రక్కు ఒక్కసారి విరగడంతో పట్టాల పైన నిలిచి పోయింది. అటుగా వస్తున్న కాకినాడ-తిరుపతి పాసింజర్ రైలు డ్రైవర్ గమనించి రైలు ఆపడంతో ప్రమాదం తప్పింది. అరగంట పాటు వైజాగ్ నుండి విజయవాడ వెళ్లే రైళ్లునిలిచిపోయాయి. అనంతరం ట్రాక్టర్ ట్రక్కును తొలగించటంతో తిరిగి యథావిధిగా రైళ్ల రాకపోకలు కొనసాగాయి.

నిర్లక్ష్యంగా పనిచేస్తే చర్యలు : ఎంఇఒ

ప్రజాశక్తి-కంచికచర్ల

పాఠశాలలకు సకాలంలో రాకుండా, విధుల పట్ల నిర్లక్ష్యం వహించే ఉపాధ్యాయులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఎంఈఓ యల్ చిట్టిబాబు హెచ్చరించారు. కంచికచర్ల మండలం మోగులూరు గ్రామంలో యస్ టి కాలనీలో గల మండల పరిషత్ పాఠశాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరును సకాలంలో ఆన్లైన్‌లో అప్లోడ్ చేయకపోవటంతో సిబ్బందిని మందలించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను పరిశీలించారు. అంతకు ముందు కంచికచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఇప్పటి వరకు కంచికచర్ల హైస్కూల్ లో 500 మంది విద్యార్థులకు గాను కేవలం 250 మంది మాత్రమే మధ్యాహ్న భోజనం తినే వారిని, రెండు రోజుల నుండి 300 మందికి పైగా తింటున్నారని పేర్కొన్నారు. ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేలా అవగాహన కల్పించాలని సూచించారు. పోషక విలువలతో కూడిన, రుచి కరమైన భోజనం అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్

జగనన్న లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని, ప్రాధాన్యతా భవనాలు గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్ నిర్మాణాలను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ నుంచి ఆర్డీఓలు, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, డిఎల్డీఓ, ఇంజనీరింగ్ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న ఇళ్లు, ప్రాధాన్యతా భవన నిర్మాణాలు, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గుర్తించిన పనుల పురోగతిపై జాయింట్ కలెక్టర్ డా. అపరాజిత సింగ్ తో కలసి మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న లేఅవుట్లలో లెవెలింగ్, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలను ఈనెల 25 కల్లా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారులకు ఇప్పటికే దిశానిర్ధేశం చేయడం జరిగిందని, ఆయా పనులు పూర్తయిన వెంటనే లబ్దిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉయ్యూరు మండలంలో రూరల్, అర్బన్ ఇళ్ల నిర్మాణాలలో వెనుకబడి ఉన్నాయని, వారికున్న లేఅవుట్లలో అన్ని సదుపాయాలు ఉన్నప్పటికీ ఇళ్ల నిర్మాణాలకు కృషి చేయడం లేదని ఉయ్యూరు మండల ఎంపీడీఓ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మచిలీపట్నం అర్బన్ లేఅవుట్ కరగ్రహారంలో పనులు పూర్తయిన బ్లాక్‌లలో నిర్మాణాలు చేపట్టాలని బందరు ఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఫ్యామిలీ డాక్టర్స్ పథకం అమలు నేపథ్యంలో వైయస్ఆర్ హెల్త్ క్లీనిక్ భవన నిర్మాణా లను అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంజూరు చేసిన పనులన్నింటికీ గ్రౌండింగ్ జరగాలని, అదే విధంగా బిల్లులను అప్లోడ్ చేయాలని ఎంపీడీఓలకు సూచించారు. అలాగే ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్డుల పంపిణీపై అవగాహన.. లేని పెడన మున్సిపల్ కమిషనర్ పై కలెక్టర్ అసహనం ప్రదర్శించారు. డిఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, హౌసింగ్ ఇన్చార్జీ పీడీ జివి. సూర్యనారాయణ. సీపీట వై. శ్రీలత, ఎస్ఈ పీఆర్: ఈరాస్వామి, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ, డిపిఓ నాగేశ్వరనాయక్, ఇతర అధికారులు కలెక్టర్ తో పాటు ఉన్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా

జాతీయ పోటీలకు జాస్మిన్ ఎంపిక

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఉంగుటూరు మండలం ఉంగుటూరు జడ్పీహెచ్ హైస్కూల్ ఉన్నత పాఠశాల కష్ణాజిల్లా తరపునుంచి హ్యాండ్ బాల్ నేషనల్‌కి షేక్ బషోరా జాస్మిన్ సెలెక్ట్ అయ్యారు. బీహార్లోని జగదీశ్వరి అకాడమీ స్టేడియంలో ఈనెల 16,17, 18 తేదీలలో జరిగే మ్యాచ్‌లకు ఆడేందుకు జాస్మిన్ వెళ్లారు. ఈ పోటీల్లో ఆమె విజయం సాధించాలని అందరూ కోరారు.

గృహా నిర్మాణాల పురోగతిపై సమీక్ష

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలో జగనన్న కాలనీలో గృహాల నిర్మాణం తప్పనిసరిగా చేపట్టాలని ఎంపీడీవో శేషగిరిరావు అన్నారు. బుధవారం మండల కార్యాలయంలో ఉంగుటూరు మండలంలో తేలప్రోలు, అత్కూరు, పెద అవుటపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని లే అవుట్స్‌లో గృహ నిర్మాణం పురోగతిపై మండల స్థాయిలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యద ర్శులతో సమావేశం నిర్వహించారు. శేషగిరిరా మాట్లాడుతూ గృహాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ నెల 25 లోపు బేస్ మెంట్ వేసుకొని యెడల పట్టాలు రద్దు చేస్తామని లబ్దిదారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫణి ధూర్జటి, ఎం.అమీర్ బాష , ఎం.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

తంబి ఉత్సవాల పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-గన్నవరం : జనవరి 13,14,15 తేదీల్లో ఉంగుటూరు మండలం పెద ఆవుటపల్లిలో జరగనున్న జోసెఫ్ తంబి ఉత్సవాల విజయవంతానికి అధికారులు సహకరించాలని తంబి పుణ్యక్షేత్రం దైవ సేవకులు ఫాదర్ సుధాకర్ లారెన్స్ కోరారు. బుధవారం పుణ్యక్షేత్రంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. లారెన్స్ మాట్లాడుతూ తంబి ఉత్సవాల్లో పాల్గొనేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి తమిళనాడు తో పాటు ఇతర దేశాల నుంచి యాత్రికులు వేలాదిగా హాజరవుతారని తెలిపారు. మూడు రోజులపాటు వారికి ఏ విధమైన ఇబ్బంది కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేస్తామన్నారు. పోలీసు అధికారులతో పాటు పంచాయితీ, ఫైర్ అధికారులు తమ వంతు సహకారం అందించాలని చెప్పారు. పంచాయతీ అధికారులు రోడ్డుకిరువైపులా షాపులు ఏర్పాటు చేసే పని ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. పారిశుధ్య పనులు వేగంగా చేయించుకోవాలన్నారు. ఆలయ ప్రాంగణంతో పాటు పరిసరా ఏరియాల్లోనూ పారిశుధ్య పనులను తాము జాగ్రత్తగా చేయిస్తామన్నారు. కరెంటు సమస్య లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ సర్పంచ్, అగ్నిమాపక అధికారులు, పోలీసులు, ఆలయ పెద్దలు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల చేస్తున్న గురువులు, పెద్దలు

రైతు కన్నీటిలో ప్రభుత్వం కొట్టుకుపోవటం ఖాయం : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి

మాండూస్ తుఫాన్‌తో పంటలు నష్టపోయి రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రాష్ట్రప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమని టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా విమర్శించారు. టిడిపి పెదపారుపూడి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి ఆధ్వర్యంలో బుధవారం యలమర్రు గ్రామంలో తడిచిన వరి పనలను పరిశీలించారు. ఈ సందర్భంగా కుమార్‌రాజా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులను పట్టించుకున్న దాఖలాలు ఎక్కడా కనబడటం లేదని పేర్కొన్నారు. తేమశాతం సాకు చూపించి కొనుగోలు చేయటం జాప్యం ఒక రకమైతే, కొనుగోలు చేసిన ధాన్యానికి గిట్టుబాటు ధర ఇవ్వకపోవటం బాధాకరమన్నారు. రైతు రాజ్యం అని చెప్పుకునే ప్రభుత్వాలు రైతును పట్టించుకోకపోతే, రైతు కన్నీటిలో ప్రభుత్వం కొట్టుకుపోవడానికి ఎంతో దూరంలో లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతు సమస్యలను పరిష్కరించడానికి, రైతుకు మేలు చేయటానికి, కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే నగదు రైతుల ఖాతాల్లో జమ చేయడానికి ఆలోచన చేయాలని కోరారు. రైతులను ఇబ్బందులకు గురి చేస్తే తెలుగుదేశం పార్టీ రైతులు పక్షాన పోరాటానికి వెనకడుగు వేయకుండా సిద్ధంగా ఉంటుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

వరి పంటలు పరిశీలిస్తున్న వర్ల కుమార్ రాజా, తదితరులు

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు సహకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్

ప్రభుత్వ లక్ష్యాల సాధనకు బ్యాంకర్లు పూర్తి స్థాయిలో సహకరించాలని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా కోరారు. బుధవారం కలెక్టర్ బంగ్లాలో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో ఆయన పలువురు బ్యాంకు మేనేజర్లతో, కో- ఆర్డినేటర్లతో టిడ్కో గృహాల కేటాయింపు ప్రగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన గుడివాడలో ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అర్హులైన లబ్ధిదారులకు టిడ్కో గృహాలను అందించనున్న నేపథ్యంలో రుణాల మంజూరు వేగవంతం కావాలన్నారు. 365, 430, చదరపు అడుగుల గృహాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని సూచించారు. మచిలీపట్నంలోని గో సంఘం ప్రాంగణంలో టిడ్కో మొత్తం 864 యూనిట్లు కాగా అవి సంపూర్ణంగా పూర్తయ్యాయని, అలాగే రుద్రవరంలో 1440 గృహాలుగాను 90 శాతం ఇప్పటికే పూర్తయ్యాయని టిడ్కో ఎస్ఈబీ చిన్నోడు కలెక్టర్‌కు తెలియజేస్తూ రోడ్లు, డ్రైను, అండర్ గ్రౌండ్ వాటర్ సంపు తదితర మౌలిక సదుపాయాలు 50 శాతం పూర్తయ్యాయని, 18 అపార్ట్మెంట్లకు 18 అప్రోచ్ రోడ్లు పూర్తయ్యాయని నివేదించారు. ఈ సమాచారం పై స్పందించిన కలెక్టర్ మాట్లాడుతూ జి ప్లస్ 3 సముదాయాలకు ముఖ ద్వారం నిర్మించే ముందు ప్రహరీ గోడ సైతం ఏర్పాటు చేస్తే బాగుంటుందని గేటెడ్ కమ్యూనిటీ మాదిరిగా నిర్మించడానికి అంచనా వ్యయం సిద్ధం చేయాలని సూచించారు. బ్యాంకులలో రుణాలు తిరస్కరింపునకు గురైన వారి వివరాలు సేకరించి తిరిగి రుణాలు మంజూరు చేసేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, మెప్మా పి డి విశాలాక్షి, జిల్లా రిజిస్టర్ ఉపేంద్రరావు , లీడ్ బ్యాంకు మేనేజర్ సాయిరాం పాల్గొన్నారు.

హెర్బల్ డ్రగ్ టెక్నాలజీ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్

కృష్ణా యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కే. బి. చంద్ర శేఖర్, గుడ్లవల్లేరు వి. వి. ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యుటికల్ సైన్సస్ ప్రొఫెసర్ పి. రవీష సంయుక్తంగా రచించి హిమాలయ పబ్లిషర్స్ చే ముద్రింపబడిన హెర్బల్ డ్రగ్ టెక్నాలజీ పుస్తకంను కష్ణా యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ కే. బి. చంద్ర శేఖర్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సెలర్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యను అభ్యసిస్తున్న డి. ఫార్మసీ, బి. ఫార్మసీ, ఎం. ఫార్మసీ మరియు ఫార్మసీ లో పరిశోధన చేస్తున్న విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఈ పుస్తకాన్ని రచించారాని తెలిపారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత పి. రవీష ను వైస్ ఛాన్సెలర్ కే. బి. చంద్ర శేఖర్ అభినందించారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం లో యూనివర్శిటీ ఆర్ అండ్ డి డైరెక్టర్ కే. జయలక్ష్మి, ఫార్మసీ అధ్యాపకులు డాక్టర్ శివ సాయి కిరణ్ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు కొట్టివేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, మరో 10 మందిపై గూడూరు పోలీసులు నమోదు చేసిన హత్యాయత్నం కేసు లో నేరం నిరూపణ కాకపోవటంతో కేసును కొట్టివేస్తూ మచిలీపట్నం అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి కేత అరుణ బుధవారం తీర్పు చెప్పారు. గూడూరు మండలం ఆకుమర్రు గ్రామానికి చెందిన కమ్మగంటి నాగమల్లేశ్వరరావు మరో నలుగురు కలిసి తమపై కారుమంచి కామేశ్వరరావు, కారుమంచి అర్జున్ రావు, కారుమంచి శ్రీనివాసరావు, కారుమంచి సుబ్బారావు, కారుమంచి మహేష్, వెంప శ్యాంబాబు, వెంప నవ మని రాజు (40), కారుమంచి రాంబాబు (22), కారుమంచి వేణు (28), కారుమంచి పరిమళకుమారి, కారుమంచి నాగమణి కలిసి మారణాయుధాలతో దాడి చేసి తమపై హత్యా ప్రయత్నం చేశారని 2016 డిసెంబర్ 22వ తేదీని ఇచ్చిన ఫిర్యాదుపై గూడూరు పోలీస్ స్టేషన్ లో హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అప్పటి సీ.ఐ కే.విల్సన్ బాబు 15 మంది సాక్షులు తో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసు విచారణలో ప్రాసిక్యూషన్ నేరారోపణ తగిన సాక్ష్యాలు ప్రవేశపెట్టలేకపోవడంతో నిందితుల పై నేరం రుజువు కాలేదని కేసు కొట్టివేసి నిందితులునీ నిర్దోషులుగా విడుదల చేస్తూ న్యాయమూర్తి అరుణ తీర్పు చెప్పారు. కేసు విచారణ ఆరు సంవత్స రాల పాటు జరిగింది. నిందితుల తరపున న్యాయవాదులు లంకిశెట్టి బాలాజీ, కొట్టే రఘురాం, జి ప్రభాకర్ రావు కేసు వాదించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-తోట్లవల్లూరు

రాష్ట్ర ఉపాధి హామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి పుట్టినరోజు పురస్కరించుకుని బుధవారం 60 మంది వృద్ధులకు అన్నదానంతో పాటు దుప్పట్ల పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ రూపకర్త అయిన వీరంకి వెంకట గురుమూర్తిని సన్మానిస్తూ, లయన్స్ క్లబ్ నిర్వాహకులు కేక్ కట్ చేసి గురుమూర్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అభాగ్యులుగా ఉన్న వృద్ధులకు అన్నదానం చేయటం తనకెంతో తృప్తినిచ్చిందని, ఈ మహాత్ర కార్యం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని గురుమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో చాగంటి అంజిరెడ్డి(సాంబిరెడ్డి), ఎల్ వి ఆర్, చెక్కా ఉదయ భాస్కర్, పిట్టు వెంకటేశ్వరరావు,వల్లభాపురం జగదీష్, వల్లూరు కిరణ్, వల్లూరు మోహన్ కుమాం పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నేడు కార్మికుల మహాప్రదర్శన

ప్రజాశక్తి- కంచికచర్ల : సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 11వ మహాసభలను పురస్కరించుకొని ఈ నెల 15న విజయవాడలో జరిగే కార్మికుల మహా ప్రదర్శనలో, బహిరంగ సభను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. మహాసభలు జయప్రదం కోరుతూ బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో పారిశుద్ధ్య కార్మికుల తో సమావేశం నిర్వహించారు. ఈ నెల 15న ఉదయం 10 గంటలకు వన్ టౌన్ పంజా సెంటర్ నుండి హిందూ హైస్కూల్ జెండా చెట్టు వరకు కార్మిక ప్రదర్శన ఉంటుందని, అనంతరం హిందూ హైస్కూల్ వద్ద జండా చెట్టు సెంటర్లో జరిగే బహిరంగ సభ జరుగుతుందన్నారు. మహా కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సభలో ఆశ అంగన్వాడి భవన్ నిర్మాణ ఉద్యోగులు ఔట్సోర్సింగ్ ఇతర స్కీం వర్కర్లు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కంచికచర్ల మండల కార్యదర్శి బెజ్జం భూషణం పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నందిగామ : సిఐటియు ఎన్టీఆర్ జిల్లా 11వ మహాసభలు జయప్రదం చేయాలని నందిగామ సిఐటియు కమిటీ తరపున అన్ని రంగాల కార్మికులకు విజ్ఞప్తి చేశారు. నందిగామ సిఐటియు మండల కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో లో సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె. గోపాల్, నందిగామ సిఐటియు మండల సహాయ కార్యదర్శి కర్రీ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

కంచికచర్లలో మాట్లాడుతున్న కోట కళ్యాణ్

నందిగామలో మాట్లాడుతున్న కటారపు గోపాల్

కేతనకొండలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం మండలంలో కేతనకొండ గ్రామంలో రూ.30లక్షలతో అభివృద్ధి పనులకు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఈ నిధులు మండల, ఎంపిపి నిధుల నుండి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేతనకొండ గ్రామంలో ఎంపిటిసి 2 సెగ్మెంట్లో కొమ్మూరి రామకోటేశ్వరరావు(బాల), స్థానిక ప్రతినిధులు అంగన్వాడీ స్కూల్‌ను సందర్శించారు. పిల్లల గురించి ఆహార పోషకాలు గురించి వివరాలు తెలియజేశారు. పిల్లలు మంచి ఆహారం సేవించి మంచిగా ఆరోగ్యంగా ఉండే విధంగా పిల్లలను చూడాలని కోరారు. స్థానిక ప్రజా ప్రతినిధులు రూ.27 లక్షలతో డ్రైనేజీ నిర్మాణం పనులు మరో రూ.3 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలియజేశారు. సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధికూడా తీసుకువెళ్తున్న జననేత జగన్ అని, స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రామకృష్ణ నాయక్, పంచాయితీ కార్యదర్శి సరోజబాయ్ గ్రామ సర్పంచ్ నళిని ఆశాలతఎంపిపి పొలడు గు జోత్స్న జడ్‌పిటిసి వైస్ చైర్మన్ శ్రీదేవి సెగ్మెంట్ 2 ఎంపిటిసి కొమ్మూరు రామ కోటేశ్వరరావు (బాల)ఎంపిటిసిసర్వర్‌రాజు ఇబ్రహీంపట్నం మండల కో ఆర్డినేట్ ఆప్షన్ మెంబర్ నాగుల్‌మీరా సయ్యద్ జానీ గ్రామ కన్వీనర్ అంకశాల నాగేశ్వరరావు అచ్చారావు వైస్ ప్రెసిడెంట్ శివ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కంచికచర్ల : మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు అన్నారు. కంచికచర్ల మండలం పరిటాల గ్రామంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కంచర్ల పద్మావతి నూతనంగా ఏర్పాటు చేసుకున్న చిన్న తరహా పరిశ్రమను బుధవారం మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు వైయస్ జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, కార్యక్రమాలను వినియోగించుకుంటూ మహిళలు స్వయం ఉపాధి ద్వారా చిన్న తరహా కుటీర, పరిశ్రమలు ఏర్పాటు చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక మంలో గ్రామ సర్పంచ్ యద్దనపూడి ఆనంద జ్యోత్స్న, వైసిపి నాయకులు మార్తా శ్రీనివాసరావు, రామకృష్ణ, కార్యదర్శి షేక్ మీర్జావలి తదితరులు పాల్గొన్నారు.

కుదపలో 'ఇదేంఖర్మ రాష్ట్రానికి'

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండలం కుదప, రుద్రవరం గ్రామాల్లో జరిగిన ఇదేం ఖర్మ... మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ పర్యటించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి మరియు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి రూ.లక్ష సాయం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్త, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున సోషల్ మీడియా లో యాక్టివ్ గా ఉండే ఇడుపులపాటి సంతోష్ కుమార్ ఇటీవల కాలంలో బైక్ ప్రమాదంలో మతి చెందాడు. విషయాన్ని తెలుసుకొని బుధవారం సంతోష్ కుమార్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయాన్ని శాసనసభ్యులు సామినేని ఉదయభాను అల్లుడు మారెళ్ళ పుల్లారెడ్డి, తనయులు, వైఎస్సార్సీపీ నాయకులు మారెళ్ల విజయ నరసింహ రెడ్డి అందజేశారు.

రెజ్లింగ్ పోటీలకు హనిమిరెడ్డి విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-మైలవరం : ఉమ్మడి కృష్ణాజిల్లా స్కూల్ గేమ్స్ అండర్-14, అండర్-17, రెజ్లింగ్ పోటీల్లో స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. రాంప్రసాదరావు తెలిపారు. ఈ నెల 13వ తేదీన ఉంగుటూరులో జరిగిన పోటీలలో బి బద్దునాయక్ అండర్ 14, పి సిద్ధులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా రన్నారు. వీరు ఈనెల 18,19 తేదీలలో చిత్తూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. విద్యార్థులతోపాటు వ్యాయామ ఉపాధ్యాయులు కే వెంకయ్య, జి మెస్సి రోజీనాలను ఉపాధ్యాయులు,విద్యార్థులు సిబ్బంది అభినందించారు.

కరాటే కుంగ్‌ఫూలో గౌతమ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మైలవరం : జాతీయస్థాయి కరాటే కుంగ్‌ఫు ఛాంపియన్‌షిప్ పోటీల్లో మైలవరం గౌతమ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచినట్లు ఆ పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పెండెంట్, గొల్లపూడి రమేష్, సురేష్ బుధవారం తెలిపారు. న్యూ షావలిన్ కుంగ్‌ఫు అకాడమీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ఆరవ జాతీయస్థాయి కరాటే కుంగ్‌ఫు ఛాంపియన్‌షిప్ పోటీల్లో బి పవన్ నందన్, జి ఉజ్వల్, బి లాస్య నందన, జి గగన్ లు, హె హింగ్ షావలిన్ కుంగ్‌ఫు అకాడమీ ద్వారా పాల్గొని ప్రథమ స్థానాలను సాధించారన్నారు. ఈ సందర్భంగా పథకాలు సాధించిన విద్యార్థులతో పాటు,మాస్టర్ పిట్టల అప్పారావు ను ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

గ్రూప్-3,4 పరీక్షలకు ఉచిత శిక్షణ

ప్రజాశక్తి-నందిగామ : ఎపిపిఎస్సి ఎండోమెంటు డిపార్టుమెంటు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,గ్రేడ్ 3, రెవెన్యూ సర్వీసెస్ గ్రూప్ 4 జూనియర్ అసిస్టెంటు, కంప్యూటర్ ఆపరేటర్ మెయిన్స్ పరీక్షలకు 60 రోజులు ఉచిత శిక్షణకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఎపిస్టడీ సర్కిల్ ఫర్ బ్యాక్వర్డ్ క్లాసెస్ ఉమ్మడి కృష్ణాజిల్లా సంచాలకులు సి.హెచ్.లక్ష్మీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రిలిమనరీ పరీక్షలలో అర్హత సాధించిన వారికి 60 రోజులు ఉచిత శిక్షణ, స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు తెలిపారు.ప్రిలిమనరీ మెరిట్ పరీక్షల మెరిట్ ఆధారంగా 60 మందిని ఎంపిక చేయటం జరుగుతుందని పూర్తి వివరాలకు సెల్ నెం. 9505094349,9966849937 సంప్రదించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు దోహదం

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరు ఎస్ఎల్ఆర్ ప్రతిభ మోడ ల్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో స్థానిక సాయిరాఘవ ఎస్టేట్ లో అధ్యాపకు లు, విద్యార్థులు బుధవారం 300 మొ క్కలు నాటారు. ఈసందర్భంగా కళా శాల ప్రిన్సిపాల్ ఎల్ శ్రీనివాసరావు మా ట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో దోహదపడతాయ న్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటేం దుకు ఆసక్తి చూపాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో బిసిడి ఆర్డినేటర్ నాగరాజు, బ్రహ్మకుమారి, ఈశ్వర య్య, విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ చారిమతిదేవి, తదితరులు పాల్గొన్నా రు.

ప్రకృతి వైపరీత్యాలు, ప్రభుత్వ నిబంధనలతో

వరి రైతుల సతమతం

ప్రజాశక్తి - గంపలగూడెం : రైతులు ధాన్యం పండించే నేపథ్యంలో ప్రకతి వైపరీత్యాలకు తోడు ప్రభుత్వ నిబంధనలు నిర్లక్ష్యంతో రైతులు సతమతమవుతున్నారు. మొక్క వేసింది మొదలు కోత కోసేలోపు అనేక వైపరీత్యాలు రైతును వెంటాడి వెంటాడి దాడి చేస్తుంటే, మరోవైపు కోత కోసిన తరువాయి ధాన్యం ఇంటికి చేర్చా తీరా అమ్మ చూపే సమయంలో ప్రభుత్వం పెట్టిన నిబంధనలతో ధాన్యాన్ని తగనమ్ముకోక తప్పడం లేదు. గంపలగూడెం మండలంలో ఈ ఏడాది ఎంటియు 1262, 1061, బి పి టి 52 04 ఈ మూడు రకాల వరి వంగడాలను సాగుచేసినట్లు గంపలగూడెం మండల వ్యవసాయ అధికారులు తెలిపారు. మొత్తం మండలంలో 3200 హెక్టార్లలో వరిని సాగు చేశారు. 3200 హెక్టార్లలో పండించిన ధాన్యాన్ని అమ్మేందుకు నానా అవస్థలు, ఇబ్బందులు వారి మాటల్లోనే..

ప్రభుత్వం చెబుతున్న మాటలు బోగస్
చెరుకూరి రాజేశ్వరరావు, విజయవాడ పార్లమెంటరీ రైతు నాయకులు

ఇంతవరకు ఎక్కడ కొనుగోలు జరగలేదు. 20 రోజుల నుండి రైతులు ధాన్యాన్ని రోడ్లపై పోసి నానా అవస్థలు పడు తున్నారు. ప్రభుత్వం ఆలోచన చేయాలి, మిర్చి పంటలు వివిధ వ్యాధులతో దెబ్బతిన్నాయి. ప్రభుత్వం అంచనాలు తయారు చేసి పరిహారం చెల్లించాలి.

గతేడాది నగదు నేటికీ జమచేయలేదు
రేగళ్ల వీరారెడ్డి, ప్రముఖ రైతు, గంపలగూడెం

ప్రభుత్వం ధాన్యం కొనుగోలులో జాప్యం, ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సామాన్య రైతు అందుకోలేడు. దీనితో ప్రైవేట్ వ్యాపారులను ఆశ్రయిస్తున్నాడు. అంతేకాదు ప్రభుత్వం మీద రైతులకు నమ్మకం సన్నగిల్లింది. గంపలగూడెం లో ఒక్క లారీ మాత్రమే కొనుగోలు చేశారు. గత ఏడాది ధాన్యపు నగదు నేటికీ రైతుల అకౌంట్లో జమ కాలేదు.

నామమాత్రపు కొనుగోలు కేంద్రాలతో ఇబ్బందులు
గువ్వల సీతారామిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతుల సంఘం అధ్యక్షులు,

నామమాత్రపు కొను గోలు కేంద్రాలు పెట్టి ప్రభుత్వం రైతులను దెబ్బతీసింది. ఆరుగాలం పండించిన పంటను కోత కోసే సమయానికి తుఫాను దెబ్బ తీసింది. తీరా అమ్ముకునే సమయంలో ప్రభుత్వం కొననందున క్వింటాలకు 500 తక్కువతో ప్రైవేట్ వ్యక్తులకు విక్రయించాల్సి వచ్చింది.

ధాన్యం కొనుగోలు చేయడంలేదు
గోను రోషి బాబు, గంగాదేవిపాడు, గోసవీడు

అధికారులు ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదు. అందుచే రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు విక్రయిస్తున్నారు. దీనివల్ల రైతుకు నష్టం వాటిల్లింది.

పోరాడితేనే సమస్యలకు పరిష్కారం : సిఐటియు

సిఐటియు మహాసభలో మాట్లాడుతున్న పోలినాయుడు

ప్రజాశక్తి-అవనిగడ్డ

సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేసే కార్మికులంతా ఐక్యంగా పోరాడితేనే ఎదుర్కొంటున్న సమస్యలను సాధించుకోగలుగుతామని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పోలినాయుడు సూచించారు. బుధవారం అవనిగడ్డ ఎంజి హోమ్‌లో మండల సిఐటియు నాలుగో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలినాయుడు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, దాని కను సన్నల్లో నడుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాలను కూడా పాటించటం లేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వడం లేదన్నారు. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి లేబర్ కోడ్లను తీసుకురావడం ద్వారా కార్మికులు, ఉద్యోగుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. అధికారంలోకి రాకముందు జగన్మోహన్ రెడ్డి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. మూడేళ్లు దాటినా ఆ ఊసే ఎత్తకపోవటం బాధాకరమన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం నారాయణరావు సందేశం ఇచ్చారు. ఎస్ డబ్ల్యు ఎఫ్ నాయకులు ఎన్ అర్జున్ రావు, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు అన్నపురెడ్డి నాగమణి, హెడ్ పోస్ట్ మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు సందేశాలు ఇచ్చారు.సిఐటియు అవనిగడ్డ మండల అధ్యక్షులుగా అన్నపరెడ్డి శ్రీనివాసరావు, కార్యదర్శిగా నడకుదుటి అర్జునరావు, ఉపాధ్యక్షులుగా గాదె సుశీల, అన్నపరెడ్డి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శులుగా సైకం వెంకటలక్ష్మి, యద్రంశెట్టి రమాదేవి, కోశాధికారిగా అన్నపరెడ్డి నాగమణిలను ఎన్నుకున్నారు. సభ్యులుగా బేగ్, రాజు, లక్ష్మీ రేఖ, ఎం కాశీహంస, యక్కటి రాధిక, పి.వెంకటేశ్వరరావు, రోజా,ప్రదీప్‌లను ఎన్నుకున్నారు.

కూరగాయ పంటలకు తీవ్ర నష్టం

ప్రజాశక్తి-మోపిదేవి

మోపిదేవి మండల పరిధిలోని కోసూరు వారి పాలెం చిరువోలు లంక, మేరకనపల్లి, నాగయ్య తిప్ప, తదితర గ్రామాల్లో సుమారు 200 ఎకరాల్లో టమాట, మరో 100 ఎకరాల లో మిర్చి, 80 ఎకరాల్లో బీర, తదితర కూరగాయపంటలు పండిస్తున్నారు. మాండూస్ తుఫాన్ కారణంగా గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలకు టమాట, మిర్చి, బీర, తదితర కూరగాయల పైర్లు పూర్తిగా పాడైపోతున్న పరిస్థితి మండలంలో నెలకొని ఉంది. ఈ విషయమై ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి పంట నష్టం అంచనాలను రూపొందించి, ఆయా కూరగాయ పంటలు వేసి నష్టపోతున్న రైతులకు వెంటనే పంట నష్టం చెల్లించాలని కూరగాయ రైతులు ముక్తకంఠంతో కోరుకుంటున్నారు. టమాట, మిర్చి

పంటలకు ఇప్పటికే పూర్తిస్థాయి లో నష్టం వాటిల్లి రైతులు నిస్సహాయ స్థితిలో ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ విషయమై ఉద్యానవన శాఖ అధికారి చందు జోసఫ్ సుందరం వారిని వివరణ కోరగా ప్రభుత్వం నుంచి తమ కు పంట నష్టం అంచనాలు రూపొందించేందుకు ఏ విధమైన ఉత్తర్వులు అందలేదని తెలిపారు.

క్యాన్సర్‌పై అవగాహనా సదస్సు

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారిక విభాగాధిపతి డాక్టర్ కెవి శాంతకుమారి ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఉమారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి నెల్లూరులోని మేడి కవర్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌లో పనిచేస్తున్న ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ చౌడేపల్లి అవినాష్ హాజరై అవగాహన కల్పించారు. నిశ్శబ్ద హంతకి క్యాన్సర్ అని క్యాన్సర్ పట్ల అవగాహన కలిగి ముందస్తు జాగ్రత్త తీసుకోవాలన్నారు. వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా అర్థశాస్త్ర విభాగాధిపతి ఎ.వీర కుమారి ఆధ్వర్యంలో భారతదేశంలో ప్రణాళికలు అంశంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. రావులపాలెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ అర్థశాస్త్ర అధ్యాపకులు ఎస్.వేణుగోపాల్ హాజరై ప్రణాళికల అవశ్యకత, ప్రణాళికలు, విజయాలు ప్రణాళికలు, ఉపయోగాలు వివరించారు. విద్యార్థులు, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ చౌడిపల్లి అవినాష్

బుక్‌లెట్‌ను అందజేస్తున్న సింహాద్రి రమేష్‌బాబు

అన్ని తరగతి ప్రజలకు మేలే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-అవనిగడ్డ

రాష్ట్రంలో అన్ని తరగతుల ప్రజలకు మేలు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని రెండో సచివాలయం పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి ప్రతి షాప్ కి తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిపక్షాలు కూడా ఆకర్షితులు అయ్యేలా సీఎం పాలన సాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శనీయమన్నారు. అందుకే మంత్రులు, ఎమ్మెల్యేలను నిత్యం ప్రజల మధ్యనే ఉండమంటున్నారన్నారు. మంచి జరిగితేనే ఆదరించమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చెబుతున్నారని ఇలా దమ్ముగా చెప్పిన ముఖ్యమంత్రి గతంలో ఎవరూ లేరన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, వైసిపి నియోజకవర్గం అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, ఉప సర్పంచ్ గాజుల జై గోపాల్, పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పొలాల్లో నీటిని బయటకు పంపాలి

ఉద్యానవనశాఖ ఎడి చందూ జోసఫ్ సుందరం

ప్రజాశక్తి-మోపిదేవి

మాండూస్ తుపాన్‌తో నాలుగురోజులుగా కురిసిన వర్షాలకు నష్టపోతున్న మోపిదేవి మండల పరిధిలోని కోసూరివారిపాలెం, నాగాయతిప్ప, మెరకనపల్లి, చిరువోల్లంక గ్రామాల్లోని టమాట, మిర్చి, బీర తదితర కూరగాయ పంటలను కంకిపాడు, అవనిగడ్డ ఉద్యానవనశాఖ ఎడి చందూ

పంటలను పరిశీలిస్తున్న చందూ జోసఫ్ సుందరం

జోసఫ్ సుందరం బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట పొలాల్లోని నిల్వవున్న నీటిని వెంటనే బయటకు తీయాలని రైతులకు సూచించారు. ఏరుకుళ్లు తెగుళ్ల వంటివి రాకుండా బోర్డెక్స్ మిశ్రమం లేదా కాపర్ ఆక్సీ క్లోరైడ్ మూడు గ్రాములు లీటరు నీటిలో కలుపుకుని మొక్క మొదలుపై వేరు తడిచేలా పోయాలన్నారు. రెండుశాతం యూరియా ద్రావణాన్ని ఆకులపై పిచికారీ చేసుకోవాలన్నారు. అవసరాన్ని బట్టి సూక్ష్మ పోషక పదార్థాలను పిచికారీ చేసుకోవాలన్నారు. తద్వారా మొక్కలు త్వరగా కోలుకుంటాయన్నారు. టమాట, మిరప, కెబేజీ పంటల్లో వచ్చే ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటికి మూడు గ్రాములు, మేంకోజబ్ రెండు గ్రాములు కలిపి మొదళ్లలో పోయాలన్నారు. టమాట, మిర్చి పంటల్లో వచ్చే ఆకుమచ్చ నివారణకు కార్బండిజం ఒక గ్రాము లీటరు నీటికి లేదా 2.5 గ్రాములు మేంకో జబ్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలన్నారు. ఆయన వెంట ఉద్యానవనశాఖ అసిస్టెంట్లు శ్రీజ, లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితో గ్రామాల్లో అభివృద్ధి : సింహాద్రి

ప్రజాశక్తి-అవనిగడ్డ

గ్రామాల్లో పంచాయతీ పాలకవర్గం, సచివాలయం సిబ్బంది, ఇతర అధికారులు సమిష్టి కృషితో గ్రామాలను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు సూచించారు. స్థానిక

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక 2023-2024 సంవత్సరానికి సంబంధించి శిక్షణ కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో ఇన్చార్జ్ ఎంపీడీవో పి.శైలజ కుమారి అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడారు. గ్రామాల అభివృద్ధిలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలన్నారు. పారిశుధ్యం, రహదారుల నిర్మాణాలకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రజల మధ్యనుండే చిన్న వివాదాలను ఘర్షణకు దారి తీయకుండా పరిష్కరించాలన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను ఓపికతో అర్థం చేసుకోవాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు వివరించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులకు చేరుతున్నదీ, లేనిదీ తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తుంగల సుమతీ దేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు దిడ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శులు ఆది అశోక్, వై.రామకుమారి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

ఎఫ్ఎంసి కోసం మౌన దీక్ష

ప్రజాశక్తి-అవనిగడ్డ

అవనిగడ్డ మండల పరిధిలోని పాత ఎడ్ల లంక

గ్రామానికి చెందిన కన్నా అమ్మాజీ అనే మహిళకు కుటుంబానికి ఫ్యామిలీ సర్టిఫికెట్ ఇవ్వనందుకు నిరసనగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం మౌన దీక్ష నిర్వహించారు. అమ్మాజీకి చెందిన భూమిని అకారణంగా ఆన్లైన్ వెబ్ నుండి రెవిన్యూ సిబ్బంది తొలగించడంతో ఆన్లైన్ చేయమని ఆ కుటుంబం అడగగా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రానికి అర్జీ పెట్టుకోమని సలహా ఇచ్చారని పేర్కొన్నారు. ఆరు నెలల నుండి ఆఫీస్ చుట్టూ తిప్పుకుంటూ ఆన్లైన్లో నమోదు చేయలేదని కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం కోసం అర్జీ పెట్టుకొని నెలరోజులైనా తహశీల్దార్ స్పందించలేదన్నారు. దీనితో విసుకు చెందిన బాధితులు బుధవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద మౌన దీక్షకు కూర్చున్నారు. బాధితులకు సంఘీభావంగా జనసేన పార్టీ నాయకులు తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని వారితోపాటు దీక్షలో పాల్గొని తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని కుటుంబ ధ్రువీకరణ పత్రాలను వెంటనే అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధితులతో పాటు జనసేన పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను, పప్పు శెట్టి శ్రీను, తుంగల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ: జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను గుర్తించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుని ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు తెలిపారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కమిటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకున్నప్పటికి ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవిస్తున్న సంఘటనలు ఉత్పన్నం అవుతున్నయన్నారు. ఈ ఏడాది జనవరి నుండి ఇప్పటివరకు 1421 రోడ్డు ప్రమాదాలు సంభవించగా 379 మంది ప్రాణాలను కోల్పోయారని మరో 1274 మంది క్షతగాత్రు లైయారన్నారు. రోడ్డు ప్రమాదాలు రాత్రి 6 గంటల నుండి 12 గంటల లోపు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. 500 ప్రమాదాలు నమోదైతే వీటిలో 474 ద్విచక్రవాహనాలు 351 కార్లు, జీపు, టాక్సీల వలన మరో 265 లారీలు, ట్రక్కులు 171 ఆటోలు కారణంగా సంభవిస్తున్నట్లు నివేదికలు తెలియజేస్తున్నాయన్నారు. వీటిని నివారించేందుకు రవాణా పోలీస్ రెవెన్యూ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ రహదారులపై ఇప్పటివరకు 120 మంది మరణించారన్నారు. ప్రాణాంతకమైన ప్రమాదాలలో ఎక్కువ శాతం భవానిపురం, ఇబ్రహీంపట్నం, కృష్ణలంక, పటమట, పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఆయా మరణాలపై జాయింట్ ఇన్‌స్పెక్షన్ జరిపి ప్రమాదాలకు రోడ్లు రద్దీ, నిర్లక్ష్యమైన డ్రైవింగ్, అతి వేగం మద్య సేవించి వాహనాన్ని నడపడం రోడ్డు పై పశువుల సంచారం కారణాలను గుర్తించడం జరిగిందన్నారు. ప్రమాదాల నివారణకు అధికారులు సూచించిన చర్యలను చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అనంతరం రవాణా శాఖ రూపొందించిన "రహదారి ప్రమాద బాధితులకు సహాయం చేయడం మన అందరి బాధ్యత" అనే వాల్ పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డిల్లీరావు విడుదల చేశారు. ఈ సమావేశంలో డిటిసి ఎం పురేంద్ర, డిసిపి శ్రీనివాసరావు, డిఎంహెచ్‌ఒ డాక్టర్ ఎం సుహాసిని, జిల్లా పంచాయతీ అధికారి జె సునీత, అర్ అండ్ బి ఎస్ఇ ఆర్ శ్రీనివాసమూర్తి, పోలీసు, రవాణా, ఆర్ అండ్ బి, జాతీయ రహదారు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

బాల్య వివాహం సామాజిక రుగ్మత

ప్రజాశక్తి-అమరావతిబ్యూరో: బాలికలకు చిన్నవయస్సులోనే వివాహాలు చేయడం హక్కులను హరించడమేనని, సమాజంలో నెలకొన్న పెద్ద రుగ్మతని వాటిని నియంత్రించేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు కోరారు. బుధవారం విజయవాడలో చైల్డ్ రైట్స్ అండ్ యు (క్రై) ఆధ్వర్యంలో బాల్యవివాహాలు నివారణ చర్యలు అనే అంశంపై సదస్సు జరిగింది. క్రై సీనియర్ మేనేజర్ బి.చెన్నయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో శ్రీనివాసరావు మాట్లాడుతూ బాలికల హక్కులను హరించే బాల్య వివాహాలు పేదరికం, నిరక్ష్యరాస్యత, మత సాంప్రదాయాలు, సామాజిక భద్రత లేకపోవడం వల్లే జరుగుతున్నాయని తెలిపారు. పూజారులను, ఖాజీలను, పాస్టర్లకు బాల్యవివాహాల విషయంలో పూర్తి అవగాహనా కార్యక్రమాలను చేపట్టాలని అన్నారు. తల్లింద్రులకు కూడా బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహనను పెంచాలని కోరారు. ఈ సందర్భంగా ఎపి బాలల హక్కుల కమిషన్ సభ్యులు జె రాజేంద్రప్రసాద్, టి ఆదిలక్ష్మి మాట్లాడుతూ చిన్న వయస్సులోనే వివాహాలు జరగడం వల్ల దీర్ఘకాలంలో మహిళల ఆరోగ్యస్థితిపై ప్రతికూల ప్రభావం పడుతుందనే అంశంపై వివరించాలని కోరారు.

10 కిలోల గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-కంచికచర్ల: హైదరాబాద్‌కు బస్సులో గంజాయి తరలిస్తున్న ఒక వ్యక్తిని కంచికచర్ల పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బుధవారం రాత్రి కీసర టోల్ ప్లాజా వద్ద ఒక బస్సుని తనిఖీలు నిర్వహించగా గంజాయి తరలిస్తూన్న వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ మొయినాబాద్ కు చెందిన సింగవరపు అరుణ్ మధుకర్ అను వ్యక్తి గంజాయితో రాజమండ్రి నుండి విజయవాడ చేరుకొని, అక్కడనుండి హైదరాబాద్ కు తెలంగాణ ఆర్టీసీ బస్సులో వెళుతుండగా పోలీసులు అదుపులో తీసుకున్నారు. అతని వద్ద నుండి 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కంచికచర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి సూచిం చారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో బుధవారం గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు (జీపీడీపీ)పై అవగాహన సదస్సు నిర్వ హించారు. తొలుత సదస్సును ఎంపీపీ ప్రసన్న కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ నిధులు, ఆర్థిక సంఘం నిధులతో పాటు మండల పరిషత్ నుంచి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరువ చేయడం ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భార్గవి, ఈఓఆర్‌డి బొర్రా శేషగిరిరావు పాల్గొన్నారు.

రోడ్డుపైనే డ్వాక్రా మీటింగ్

కమ్యూనిటీ హాలు నిర్మించాలి : ఐద్వా

ప్రజాశక్తి-విజయవాడ: సమావేశాలకు కమ్యూనిటీ హాలు వంటి సదుపాయం లేక డ్వాక్రా గ్రూపు సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే కమ్యూనిటీ హాలును నిర్మించాలని, లేనట్లయితే ఆందోళన చేయాల్సి వస్తోందని ఐద్వా 61 డివిజన్ కార్యదర్శి సిహెచ్ అరుణ అన్నారు. నెలకొక సారి జరిగే డ్వాక్రా గ్రూపు సభ్యుల సమావేశాలకు డివిజన్‌లో తగిన సదుపాయం లేక రహదారిపై నిర్వహించుకోవడాన్ని పరిశీలించిన ఆమె మాట్లాడుతూ..డివిజన్‌లో కమ్యూనిటీ హాలు లేనందున పలు రూపాల్లో డ్వాక్రా గ్రూపు సభ్యులతో పాటు స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డ్వాక్రా గ్రూపుసభ్యులు తప్పని సరిగా నెలకొక సారి సమావేశం నిర్వహించుకొని, చర్చించుకొని, తగిన నిర్ణయాలు చేయాల్సి ఉంటుందని, కానీ తగిన సదుపాయం లేక నడి రోడ్డుపై సభ్యులు సమావేశంను నిర్వహించుకోవడం దారుణమన్నారు. గతంలో శాంతి నగర్ వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న కమ్యూనిటీ హాలులో మీటింగ్ జరిగేవని, కానీ ప్రస్తుతం దానిలో ప్రభుత్వం ఆరోగ్య కేంద్రానికి కేటాయించిందని అన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసికెళ్లగా శాంతి నగర్ విఎంసి వారు పార్కు-1లో కమ్యూనిటీ హాలును నిర్మించగా, దానిలో కూడా సచివాలయం 257,258కు కేటాయించారన్నారు. విఎంసికి చెందిన పార్కు-2లో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ డిల్లీరావు, నగరపాలక సంస్థ అధికారులను కోరుతున్నట్లు ఐద్వా నాయకులు అరుణ అన్నారు. లేనట్లయితే ఆందోళన తప్పదని హెచ్చరించారు.

మొదటిపేజీ తరువాయి

ఖాళీలు ఎక్కడ?

సీనియారిటీ ప్రదర్శన, 27 నుంచి 2023 జనవరి 1వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చేకునే అవకాశం కల్పించింది. జనవరి 2 నుంచి 10వ తేదీ వరకు బదిలీ కోరుకున్న ఉపాధ్యాయులకు పాఠశాలల కేటాయింపు చేస్తారు. జీవో ప్రకారం ఆగస్టు 31 నాటికి ఉన్న విద్యార్థుల సంఖ్యను ఆధారంగా చేసుకుని బదిలీలు చేస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి కన్నా తక్కువ విద్యార్థులు ఉంటే అక్కడ ఉపాధ్యాయ పోస్టును బ్లాక్ లిస్టులో పెడతారు. ఇవన్నీ వెబ్ ఆప్షన్‌లో కనిపించిన తర్వాతే ఉపాధ్యాయులు బదిలీకి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే జాబితా విడుదలలో జాప్యంపై ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చెందుతున్నాయి. పారదర్శకత పెంపొందించేందుకు ముందస్తు జాబితాను విడుదల చేసిన తర్వాత పరిశీలనకు తగిన గడువు ఉండేలా షెడ్యూల్ ఇవ్వాలని కోరుతున్నారు.

ఉద్యమాల వేగుచుక్క సిఐటియు

పోలీసు, ఆర్‌టిఐ అధికారుల వేధింపులు, భారీ పెనాల్టీల విధింపులకు నిరసనగా కార్మికులకు అండగా నిలిచింది. కొండపల్లి ఆయిల్ అండ్ గ్యాస్ సెక్టార్‌లో పని చేస్తూ నిరంతరం సమస్యలతో సతమతమవుతున్న డ్రైవర్లు, కాంట్రాక్ట్ కార్మికులకు అండగా నిలిచి ఆందోళనలు నిర్వహించింది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పని చేస్తున్న మునిసిపల్ కార్మికులతో పాటు పార్కులు, ఇంజినీరింగ్, యుజిడి, వివిధ విభాగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికుల సమస్యలు, అలాగే క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలపై, అలాగే పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్డ్ అయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబసభ్యులకు ఆప్కాస్ ద్వారా పని కల్పించాలని, గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను పెంచాలని సిఐటియు నిరంతరం పోరాటాలు, సమ్మెలు నిర్వహించి, కొన్ని సాధించుకోవడం జరిగింది. అంగన్‌వాడీ వర్కర్లకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, ఇంటి అద్దెలు పెంచాలని, గ్రాట్యూటీ, పిఎఫ్, ఇఎస్ఐ అమలు పరచాలని ఉద్యమించింది. విజయవాడ నగరంలో ఆశా వర్కర్లకు సచివాలయాల్లో మ్యాపింగ్‌లో చోటుచేసుకున్న అవకతవకలపై వారికి అండగా నిలిచి 33 రోజుల పాటు వివిధ రూపాల్లో ఆందోళనలు, సమ్మెలు చేయడం కారణంగా వారి పాత స్థానాల్లోకి పంపించక తప్పలేదు. పెన్షనర్స్‌కు కనీస పెన్షన్ రూ. తొమ్మిది వేలు ఇవ్వాలని, విజయవాడ ప్రభుత్వ వైద్యశాలలోని 250 మంది పారిశుధ్య కార్మికుల, సెక్యూరిటీ కార్మికులకు కోవిడ్ కాలంలో మూడు నెలలకు చెల్లించాల్సిన వేతన బకాయిలు మంజూరు కోరుతూ చేసిన ఆందోళనలు, సమ్మె ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కార్మికులకు ప్రభుత్వం ఏకంగా రూ. 100 కోట్ల బకాయిలను విడుదల చేయక తప్పలేదు.

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
క్రెడిటార్ ఐ.పి.నెం. 6/2022

బిట్వీన్:
బండారు క్రాంతి కుమార్ ...పిటీషనర్
మరియు
1.తోట ప్రియాంక
2.దీవి శ్రీనివాసాచార్యులు ...రెస్పాండెంట్లు

1వ రెస్పాండెంట్ అడ్రస్:
తోట ప్రియాంక, భర్త.బాల సుబ్రహ్మణ్యం, హిందువు, వయస్సు 27 సం॥లు, గృహిణి, డోర్ నెం.4-125, కాకర్ల వీధి, గుడివాడ, కృష్ణాజిల్లా.

పై నెంబరు గల క్రెడిటార్ ఐ.పి.లో 1వ రెస్పాండెంటుకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు ఐ.పి నోటీసులు పంపిననూ తీసుకోనందున పేపరు ప్రకటన ద్వారా నోటీసులు అమలు జరుపుటకు శ్రీ కోర్టువారు ఉత్తర్వుల యిచ్చియున్నందున యిందుమూలముగా తెలియజేయటమైనది. కావున వాయిదాతేదీ అయిన ది.26-12-2022వ తేదీ ఉదయం గం॥10-30 ని॥లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు అభ్యంతరములు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయుదురు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా:26-12-2022

ఇట్లు
రావూరి రవి కుమార్,
అడ్వకేట్, గుడివాడ.

మహారాజశ్రీ అమలాపురం 2వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
M.V.O.P.No. 84/2021

Between:
సేనాపతి రాము ...పిటీషనరు
మరియు
చౌడూరు వెంకటేశ్వర్లు వగైరాలు
...రెస్పాండెంట్లు

TO:
M/s. Shashank Tours and Travels, Rep. By. Proprietor, Komati Chandra Sekhar, H.No. 43-130-1B, KL Rao Road, Now Ajithshigh Nagar, Vijayawada, Krishna Dist-520015. (Owner of Bus B.No. AP39 T 9129)

పై నెంబరు గల కేసులో మీహాజరు నిమిత్తం **ది.05-01-2023 తేదీన పై కోర్టు వారు వాయిదా వేసియున్నారు.** కావున వాయిదా రోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని హాజరై మీ యొక్క ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియపర్చవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది. 05-01-2023
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
పరమట రామప్రసాద్
నందెపు చిన వెంకటేశ్వరరావు
అడ్వకేట్స్, అమలాపురం.

మహారాజశ్రీ గుడివాడ II వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
CMA:2/2021

Between:
దాకరపు నాగమణి & 2 others .....Petitioners
And
1.దాకరపు సుదీర్
2.దాకరపు పరిశమ్మ
3.దాకరపు మాధురి ...Respondants

పై నంబరు CMA:2/2021 లో 3 వ ప్రతివాది అయిన దాకరపు మాధురి D/o Late ఏసోబు వయస్సు 27 సం॥రములు పెయ్యేరు గ్రామం, ముదినేపల్లి మండలం, కృష్ణాజిల్లా అను వారికి కోర్టు ద్వారాను మరియు రిజిష్టరు పోస్టు ద్వారాను అనేక పర్యాయములు కోర్టు నోటీసులు పంపినను అమలు జరుగనందువలన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన వేయడమైనది. పై నంబరు CMA:2/2021 లో 3 వ ప్రతివాది అయిన దాకరపు మాధురి D/o Late ఏసోబు అనువారు ది.4-1-2023 వ తేదీ ఉదయం 10-30గం॥లకు పై కోర్టులో జడ్జి గారి ముందు స్వయముగా గాని ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యెడల తెలియపర్చవలయును. లేని యెడల మీ పరోక్షమందు పై నంబరు కేసును తీర్మానము చేయుదురని తెలియపర్చడమైనది.
వాయిదా తేది:4-1-2023
గుడివాడ,
13-12-2022.
N.V.Subramanyeswara Rao,
Advocate, Gudivada.

DECLARTION
I.PERLA VIJAYALKSHMI, Aadhar.No, 525057124151, Date of birth is 09.07.1990.W/o.Pandu Rangarao Perla, Resident of D.NO.4-98/1, Hanuman janction, Bapulapaadu Mandal, Krishna District,AP.solemnly and sincerely declare that Prasently Iam calling as""PERLA VIJAYA LAKSHMI ".Hence forth I have decided to call as"VIJAYA LAKSHMI PERLA"
Date,14.12.2022.
Cell no 9861952336.

CHANGE OF NAME
Mahamkali Sai Kumar, S/o MahamKali Prabhu das &Veeranjamma R/o. D.No. 41-29/4-51, Masjid Street, Near Ravi Publishers, Ranigarithota, Krishna lanka, Vijayawada 520013, Krishna NTR District, A.P., Have Changed my name from Mahankali Sai Kumar S/o Mahankali Prabhu das & Veeranjamma (old name) to Mahamkali Sai Kumar S/o Mahamkali Prabhudas & Veeranjamma (New name) Hence after all my documents and correspondence will be continue with my new name Mahamkali Saikumar S/o Mahamkali prabhudas &Veeranjamma

IN THE COURT OF THE 1st ADDITIONAL DISTRICT JUDGE::KRISHNA, MACHILIPATNAM
M.V.O.P.No.103/2021
Between:-
1)Mallampalli Venkata Anjali
2)Mallampalli Venkata Ratnam
...Petitioners/Claimants
AND
1)Punigumati Jaya Raju(Driver of Lorry)
2)Kanugila KoteswaraRao(Owner of Lorry)
3)United India Insurance Co., Ltd., Rep.by its Branch Manager, Branch Office, Port Road, Machilipatnam. ...Respondents
To,
R2)Kanugila Koteswara Rao, S/o Appanna Hindu, aged about 50 years, owner of lorry bearing No.AP.04.T.9626, Resident of D.No.22-15/1-88/423, Bhanu Nagar, Satyanarayanapuram, Vijayawada City, Krishna District, JCJC Vijayawada.

పై నెంబరు గల MVOP నందు మీకు నోటీసు నిమిత్తం ది.03-01-2023 వ తేదీకి వాయిదా అయి ఉన్నది. కావున సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా కానీ లేదా మీ తరుపు న్యాయవాది గారి ద్వారా కానీ పై శ్రీకోర్టు వారి ఎదుట ఉదయం గం॥10-30ని॥లకు హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్నయెడల తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:03-01-2023
మచిలీపట్నం
తేదీ:13-12-2022
ఇట్లు
జి.వి.రమణ
న్యాయవాది, మచిలీపట్నం
సెల్:9393778888.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఆందోళనాకరం : మాదివాడ

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఆందోళనకరంగా ఉందనీ, ఆర్టికల్ 360 ని అమలు చేసి రాష్ట్రంలో ఆర్థిక అత్యవసర పరిస్థితి విధించాలని టిడిపి మచిలీపట్నం పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు మాదివాడ వెంకట నరసింహారావు డిమాండ్‌చేశారు. వైసీపీ ఎంపీలకు చిత్తశుద్ధి ఉంటే వెంటనే రాజీనామా చేయాలని కోరారు. స్థానిక 45వ డివిజన్ శిడింబి అగ్రహారంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. యూపీఏ హయాంలో రాష్ట్రాన్ని అశాస్త్రీయంగా విభజించారన్నారు. ఎన్నికలకు ముందు ఎక్కువ మంది ఎంపీలను ఇస్తే ప్రత్యేక హోదా తీసుకొస్తామని ఊదరగొట్టిన సిఎం జగన్మోహన్ రెడ్డి, వైసీపీ ఎంపీలు అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్ళపై పడుతున్న ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. డిసెంబర్ లోపు రోడ్లకు మరమ్మత్తులు పూర్తి చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి పనులు చేసేందుకు నయా పైసా విడుదల చేయలేదన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ నాయకుడు పుప్పాల ప్రసాద్, టిడిపి పార్లమెంట్ ప్రచార కార్యదర్శి పి. వి ఫణి కుమార్ పాల్గొన్నారు.

జాతీయస్థాయిలో విశ్వభారతి విద్యార్థుల ప్రతిభ

గుడివాడ : శ్రీశైలంలో ఇటీవల జరిగిన సనాతన నృత్య కళా విభాగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి శాస్త్రీయ జానపద నృత్య పోటీల్లో

బహుమతులు సాధించిన విద్యార్థులతో పొట్లూరి శ్రీమన్నారాయణ

విశ్వభారతి ఇంగ్లీషు మీడియం విద్యార్థులు వై.వర్షిణి, జి.దామిని జానపద నృత్యంలో రజిక పతకాన్ని శాస్త్రీయ బృంద నృత్యంలో ప్రథమ బహుమతిని సాధించినట్లు పాఠశాల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ తెలిపారు. బుధవారం స్థానిక విశ్వభారతి పాఠశాలలో విద్యర్థులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల విద్యర్థులు చదువుతోపాటు జానపద, శాస్త్రీయ నృత్యంలో ప్రతిభను చాటుతున్నారన్నారు.

వికాస్‌లో రక్తదానం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

నున్న గ్రామంలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బుధవారం జాతీయ సేవా సమితి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో బ్లడ్ డొనేషన్ క్యాంప్, ఇ-వ్యర్థాల మీద సెమినార్ ను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ జి.సమరం, కళాశాల సెక్రటరీ ఎన్.సత్యనారాయణ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.రమణ, జాతీయ సేవా సమితి కోఆర్డినేటర్ ఎన్ గోపాలకృష్ణ , జాతీయ సేవా సమితి సిబ్బంది, రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ సమరం బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించి అనంతరం ఇ-వ్యర్థాలు గురించి వివరించారు.

రక్తదాన శిబిరాన్ని పరిశీలిస్తున్న జి.సమరం తదితరులు

గుడివాడ ఆర్టీసీ డిపోలో అధికారులతో మాట్లాడుతున్న గిడుగు వెంకటేశ్వరరావు

ప్రయాణికులకు మెరుగైన సేవలే లక్ష్యం

ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-గుడివాడ

గుడివాడ డిపోకు నూతనంగా 15 బస్సులను ఏర్పాటుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని ఆర్‌టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జోన్-2 అధికారి గిడుగు వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక అర్‌టిసి డిపోను అయన జిల్లా టాన్స్‌పోర్టు అధికారి జి.నాగేశ్వరరావుతో కలిసి తనిఖీ చేశారు. గుడివాడ డిపోలో నూతనంగా నిర్మిస్తున్న గ్యారేజీ పనులు, దూరప్రాంతాలకు వెళ్లే బస్సును పరిశీలించారు. గుడివాడ డిపోలో పబ్లిక్ ఎంక్వయిరీ పనిచేయడం లేదనీ, టాయిలెట్ల వద్ద ప్రయాణీకుల వద్ద నుండి ఎక్కువగా డబ్బులు వసులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని గిడుగు వెంకటేశ్వరరావుకు విలేకర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంక్వయిరీ ఎందుకు పనిచేయడం లేదో తెలుసుకునే వెంటనే ఏర్పాటు చేస్తామన్నారు. మరుగు దొడ్ల విషయంలో కాంట్రాక్టరును పిలిచి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్టీసీని ఆదరిస్తున్న ప్రయాణీకులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జిల్లాలోని 31 డిపోల్లో ప్రత్యేకంగా సరుకులు రవాణకు ప్రతేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. గుడివాడలో నూతనంగా నిర్మిస్తున్న గ్యారేజీ పనులు 85శాతం పూర్తయ్యాయని చెప్పారు. మార్చి నెలలో ప్రారంభిస్తామన్నారు. యుటిఎస్ మిషన్ ద్వారా ప్రయాణికులకు టిక్కెట్లు అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. నూతంగా గుడివాడలో ఆర్‌టిసి బస్టాండు నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజేష్, యూనియన్ నాయకుడు దారం ఏడుకొండలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థలో కాలం చెల్లిన సమాచారం

పార్లమెంట్‌లో ప్రస్తావించిన ఎంపి వల్లభనేని బాలశౌరి

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్

ప్రజా పంపిణీ వ్యవస్థలో జనాభా విషయమై కాలం చెల్లిన సమాచారంపై లోక్ సభలో ప్రశ్నించిన ఎం పి బాలశౌరి. బుధవారం జరిగిన లోక్ సభ సమావేశంలో వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం ప్రజా పంపిణీ శాఖ మంత్రి సాధ్వి నిరంజన్

పార్లమెంట్‌లో మాట్లాడుతున్న బాలశౌరి

జ్యోతి, వాణిజ్యం, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్‌లతో ఆయన మాట్లాడారు. జాతీయ ఆహార భద్రతా చట్టం (ఎన్ఎస్ఏ) ప్రకారం 2011లో గ్రామీణ, పట్టణ జనాభా నిష్పత్తిని ఉపయోగించి జనాభాలో 67 శాతం ప్రజా పంపిణీ పథకం (పిడీస్) కవర్ చేయబడుతుంటే కాలం చెల్లిన జనాభా డేటాను ఉపయోగించడంతో ఉద్దేశించిన లబ్దిదారులు పథకం నుండి దూరంగా ఉన్నారని, ఉద్దేశించిన లబ్దిదారులందరికి చేరేలా పీడీఎస్ డేటా గ్యాప్ పూడ్చేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రణాళిక వివరాలు ఇవ్వాలని కోరారు. అంతేకాక భారతదేశం యొక్క ఎగుమతులు అక్టోబర్ 2022లో తగ్గిపోయి, అవుట్‌బౌండ్ షిప్‌మెంట్‌లను 30 బిలియన్ల మార్క్ క్రిందకు తీసుకొచ్చాయన్నారు. దాదాపు అన్ని రంగాలలో ఎగుమతులు క్షీణించడానికి గల కారణాలు తెలుపాలన్నారు.

స్వచ్ఛ భారత్ కార్మికుల పరిస్థితి దయనీయం

ప్రజాశక్తి-పెదపారుపూడి

పెదపారుపూడి మండలంలోని గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న స్వచ్ఛభారత్ కార్మికుల పరిస్థితి చాలా దయానియంగా ఉంది. చాలా పంచాయతీల్లో కార్మికులకు నాలుగు నెలల నుండి ఒక సంవత్సర కాలం జీతాల బకాయిలు చెల్లించాల్సి ఉంది. పంచాయతీ సెక్రటరీలు వీరితో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారు. జీతాలు అడిగితే ఇష్టమైతే చేయండి లేదా మానేయండి. జీతాలు మాత్రం మమ్మల్ని అడగొద్దు' అంటూ ఖరాకండిగా చెబుతూ కార్మికులను తమదైన శైలిలో వేధింపులకు గురిచేస్తున్నారు. ఈనెల ఆరోతేదీన వింజరంపాడు గ్రామపంచాయతీ సెక్రటరీ ఎంతో కాలంగా పనిచేస్తున్న కార్మికులను మాన్పించి జీతాల గురించి అడిగితే 'నన్ను అడగొద్దు' అంటూ తనదైన శైలిలో బెదిరించారు. ఆ గ్రామంలోని కార్మికులకు 12 నెలల జీతం చెల్లించాల్సి ఉంది. గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికులు సిఐటియు నాయకులను ఆశ్రయించారు. వెంటనే స్పందించిన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఒడుగు గంగాధర్ ప్రసాద్ కార్మికుల జీతాల విషయమై పెదపారుపూడి ఎంపిడిఒ సీతామహాలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. అయినా పంచాయతీ అధికారులుగానీ, ప్రజాప్రతినిధులుగానీ స్పందించటం లేదు. త్వరలోనే కార్మికుల జీతాల పెండింగ్ విషయమై జిల్లా కలెక్టర్‌ను కలిసి సమస్యలను తెలియజేస్తామనిఒడుగు గంగాధర్ ప్రసాద్ తెలిపారు. గ్రామపంచాయతీ సెక్రటరీలు అలసత్వంతోనే స్వచ్ఛభారత్, పంచాయతీ కాంట్రాక్టు కార్మికులు జీతాలు, మౌలిక సౌకర్యాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. సెక్రటరీలు వారి పనితీరు మార్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గుర్తుచేశారు. లేనిపక్షంలో వారి పరిస్థితిపైనా కలెక్టర్‌కు వివరిస్తామని తెలిపారు.

హక్కులను కాలరాస్తున్న కేంద్రం : సిఐటియు

ఉయ్యూరు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికుల హక్కులను కాలరాస్తూ హరిస్తోందని సిఐటియు కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు విమర్శించారు. స్థానిక మానికొండ సుబ్బారావు శ్రామిక భవనంలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు, కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా

సమావేశంలో మాట్లాడుతున్న మాదాల వెంకటేశ్వరరావు

విఫలమయ్యాయన్నారు. 44 కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్లుగా కేంద్రం తీసుకొచ్చిందన్నారు. ఈ లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్‌చేశారు. కనీస వేతనంగా రూ.26 వేలు ఇవ్వాలనీ, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్‌చేశారు. ఈనెల 18, 19 తేదీల్లో గన్నవరంలో జరగనున్న సిఐటియు కృష్ణాజిల్లా 11వ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలోని 25 మండలాల నుండి వివిధ రంగాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కృష్ణా జిల్లా సభ్యులు బి. రాజేష్, మండల కార్యదర్శి సజ్జా బాలగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత రైతులు, కౌలురైతులను ఆదుకోవాలి

ఉయ్యూరు : ఇటీవల వచ్చిన తుఫానుతో నష్టపోయిన రైతులు, కౌలు రైతులను ఆదుకోవాలని ఎపి కౌలు రైతుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి టి.వి.లక్ష్మణస్వామి రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఉయ్యూరులో బుధవారం ఏర్పాటుచేసిన ఎపి కౌలు రైతుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు.

సమావేశంలో మాట్లాడుతున్న టి.వి.లక్ష్మణస్వామి

నష్టపోయిన రైతుల పొలాలను అధికారులు, ప్రజాప్రతినిధులు యుద్ధప్రాతిపదికన పరిశీలించాలని కోరారు. నష్టం వివరాలను వెంటనే అంచనా వేసి బాధిత రైతులు, కౌలు రైతులకు వెంటనే పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వరి, మినుము, పెసలు, కూరగాయలు, ఆకుకూరల రైతులను ఆదుకోవాలని కోరారు. ఆర్‌బికెల ద్వారా ఉచితంగా మినుములు, పెసలను రైతులకు అందజేయాలని కోరారు. ఎపి కౌలురైతుల సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షుడు కె.శివ నాగేంద్రం మాట్లాడుతూ వ్యవసాయశాఖ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించి రైతులకు వ్యవసాయ సూచనలు అందించాలని కోరారు. నష్టపోయిన రైతులు, కౌలురైతులకు ఆలస్యం చేయకుండా వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ జట్టుకి ఆషా ఎంపిక

గన్నవరం : రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెన్సింగ్ పోటీలకు గన్నవరానికి చెందిన ఎస్‌కె ఆషా ఎంపికైనట్లు వికెఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. ఇటీవల జిల్లా స్థాయి ఎంపికలకు హాజరైన ఆషా విశేష ప్రతిభ కనపరిచిందని రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు వివరించారు. ఈనెల 20 నుంచి కర్నూలులో జరగబోయే ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ అండర్-19 ఫెన్సింగ్ పోటీలకు కృష్ణాజిల్లా జట్టు నుండి ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పారు. ఆటల్లో ఎంతో నైపుణ్యం ప్రదర్శించిన ఆషాను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు అభినందించారు. .

నేడు సిద్ధార్థ విద్యార్థుల మెగా ఈవెంట్

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: కామర్స్ చదివే విద్యార్థుల్లో ఉన్న సజనాత్మకతను వెలికితీసేందుకు తమ కళాశాలలోని కామర్స్ విభాగం ఆధ్వర్యంలో ఇన్కెండో-2కె22 పేరుతో విద్యార్థులకు వారు చదువుతున్న అంశాలతో పాటుగా సాంస్కృతిక అంశాల్లో పోటీలను నిర్వహిస్తున్నామని పీబీ సిద్ధార్థ కళాశాల డీన్ రాజేష్ సి. జంపాల చెప్పారు. బుధవారం కళాశాల ఆవరణలోని సెమినార్ హాలులో ఇన్వెండో -2కె22 కార్యక్రమం పోస్టర్‌ను కళాశాల ప్రిన్సిపాల్ మేకా రమేష్, కామర్స్ విభాగాధిపతి నారాయణరావుతో పాటు అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ఆవిష్కరించారు. అనంతరం రాజేష్ సి జంపాల మాట్లాడుతూ.. విద్యార్థులకు క్విజ్, ఫ్లోర్ క్రాసింగ్, దలాల్ స్ట్రీట్, యాడ్-మాడ్, ఫైనాన్షియల్ అనలిస్ట్, డ్యాన్స్ టూ ట్రిబ్యూట్, మైండ్ ఇట్, ఐపీఎల్, మిస్టర్ అండ్ మిస్ ఇనెకెండో- 2022 పేరుతో ఫ్యాషన్ షో నిర్వహిస్తున్నామని వివరించారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సిద్ధార్థ ఆడిటోరియంలో ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. కామర్స్ విభాగాధిపతి నారాయణరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న కళాశాలల్లో కామర్స్ చదువుతున్న విద్యార్థులు ఇన్కెండో పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపుతారన్నారు. సాయంత్రం బహుమతి ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. ఇండో అంటే ఫైర్ అనే అర్థమని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు కావూరి శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

37వ డివిజన్‌లో మొబైల్ అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-వన్‌టౌన్: టీడీపీ సీనియర్ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్ధా వెంకన్న, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే నడపబడుతున్న

మొబైల్ అన్న క్యాంటీన్ 47వ రోజు బుధవారం 37వ డివిజన్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్, గాంధీ పార్క్ వద్ద నిర్వహించారు. యువ నాయకులు కాండ్రేగుల రవీంద్ర, నెర్జీ రామారావు క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), కొట్టేటి హనుమంతరావు, పేరాబత్తుల రమణ, నాగోతి రామారావు, ఈగల సాంబ, సొమీ వెంకటేశ్వర్లు, తుపాకుల వెంకటేశ్వరరావు, చీపుల సత్యనారాయణ, రాజగిరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

16 నుండి ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంపు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఈ నెల 16వ తేదీ నుండి ఇసుజు ఐ-కేర్ వింటర్ క్యాంపును నిర్వహించనున్నట్లు ఇసుజు మోటార్స్ సంస్థ ప్రతినిధి సునీల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇసుజు మోటార్స్ ఇండియా ఆధ్వర్యంలో ఈ క్యాంపును నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్యాంపులో వినియోగదారులకు ఉత్తేజకరమైన ప్రయోజనాలు అందించనున్నట్లు తెలిపారు. డ్రైవింగ్ అనుభవంతో పాటు కారు నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియ చేస్తారన్నారు. ఈ నెల 16 నుండి 31వ తేదీ వరకు కస్టమర్లు ఉచిత 37 పాయింట్ సమగ్ర తనిఖీ, ఉచిత టాప్ వాష్, లేబర్‌పై 10 శాతం తగ్గింపు, విడిభాగాలపై 5 శాతం తగ్గింపు, లూబ్స్‌పై 5 శ్శాతం తగ్గింపు, ఉచిత రిజిస్ట్రేషన్ ఆఫర్లను పొందవచ్చని తెలిపారు.

20న సెమీక్రిస్మస్ వేడుకలకు సిఎం

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హాజరుకానున్న సెమీక్రిస్మస్ వేడుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ తలశిలరాఘురామ్, జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. క్రిస్మస్ మాసాన్ని పురస్కరించుకుని క్రిస్టియన్ సోదరి సోదరిమణులతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 20వ తేదిన జరిగే తేనేటీ విందులో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. నగరంలోని ఏప్లస్ కన్వెక్షన్ హాల్‌ను బుధవారం జిల్లా కలెక్టర్ డిల్లీరావు పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. పరిశీలనలో సబ్ కలెక్టర్ అదితి సింగ్, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టి కార్పొరేషన్ యండి జె. ఎలీషా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ పొదుపుతో పర్యావరణాన్ని కాపాడుదాం : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: విద్యుత్‌ను పొదుపు చేయడం ద్వారా వినియోగంపై ప్రజలలో మార్పు తీసుకువచ్చి ఇంధన పొదుపుతో పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవంలో భాగంగా రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులతో నిర్వహించిన విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీని బుధవారం కలెక్టర్ ఆయన కార్యాలయం నుండి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఇంధనాన్ని పొదుపు చేయడం ద్వారా పర్యావరణాన్ని కాపాడుకుని భావితరాలకు భరోసా ఇవ్వాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. గాలి నీరు బొగ్గు వంటి సహజ వనరుల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేయడం జరుగుతుందన్నారు. అదృష్టవశాత్తు దేశంలో

సూర్యకిరణాల కాంతి ఎక్కువ సమయం ఉండడంతో విద్యుత్‌ను ఎక్కువ ఉత్పత్తి చేసుకునే అవకాశం కలిగిందన్నారు. విద్యుత్ విలువ గురించి ప్రజలకు తెలియజేసి వృదా చేయకుండా పొదుపు చేసుకునేలా విద్యుత్‌ను అవసరాలకు సరిపడమాత్రమే వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశ నుండే విద్యుత్ వినియోగంపై అవగాహన కలిగివుండాలన్నారు. పగటిపూట వీలైనంత సమయం విద్యుత్ లైట్ల వినియోగాన్ని తగించాలన్నారు. విద్యుత్ పొదుపు చేసేందుకు ఎల్ఇడీ బల్బులను వినియోగించుకోవాలన్నారు. విద్యుత్‌తో పనిచేసే వాటర్ హీటర్లు, గీజర్ల బదులు సోలార్‌తో పనిచేసే వాటిని వినియోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి ట్రాన్కో జెయండి (హెచ్ఆర్) ఐ.పృధ్వీతేజ్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ జెయండి మల్లారెడ్డి, ఏపి ఇఆర్‌సి ఎడ్వయిజరీ కమిటీ మెంబర్ లక్ష్మిభీమేష్, ఏపిసిపిడిసిఎల్ సూపరింటెండెంట్ ఇంజనీయర్ శివప్రసాద్‌రెడ్డి, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు సుధాకర్, హనుమంతయ్య, ఏడిఇలు యు.శ్రీనివాస్, టి.శివరామకుమార్ పాల్గొన్నారు.

కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల

పురుషుల హ్యాండ్‌బాల్ ఛాంపియన్ 'వికాస్ బిపిఇడి'

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల హ్యాండ్‌బాల్ చాంపియన్ షిప్‌ను ఆతిధ్య వికాస్ బిపిఇడి కాలేజీ కైవసం చేసుకుంది. నాకౌట్ కమ్ లీగ్ విధానంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో విజయవాడకు చెందిన ఎస్ ఆర్ ఆర్ అండ్ సివి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, నూజివీడుకు చెందిన డిఎ ఆర్ కాలేజీలు రెండు మూడు స్థానాలలో నిలిచాయి. లీగ్‌కు నాలుగు జట్లు చేరగా, అందులో వికాస్ బిపిఇడి కాలేజీ మూడు లీగ్ మ్యాచ్‌లలోనూ గెలుపొంది విజేతగా నిలిచింది. ఈ జట్టు ఎస్ ఆర్ ఆర్, డి ఎఆర్, కెబి ఎన్ కాలేజీలపై విజయాలను నమోదు చేసుకుంది. అలాగే ఎస్ ఆర్ ఆర్ కాలేజీ జట్టు డి ఎ ఆర్, కె బి ఎన్‌లపై గెలుపొందగా, వికాస్ చేతిలో ఓటమిపాలై రెండోస్థానంలో నిలవగా, డి ఎ ఆర్ జట్టు ఒక్క కె బిఎన్‌పైనే గెలుపొందటంతో మూడోస్థానంలో ఉంది. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవంలో వికాస్ విద్యా సంస్థల వైస్ చైర్మన్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వికాస్ బిపిఇడి కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జి రాజు, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి జి రఘురామ్, వ్యాయామ అధ్యాపకులు డి రత్నబాబు, నాగరాజు, బాలాజీ, కష్ణా యూనివర్సిటీ సెలెక్షన్ కమిటీ సభ్యులు రఘురామ్, హేమచంద్ర, ఎస్ ఆర్ ఆర్ కాలేజీ ఫిజికల్ డైరెక్టర్ యుగంధర్ పాల్గొన్నారు. కష్ణా యూనివర్సిటీ జట్టు వచ్చే నెలలో సేలంలోని పెరియార్ యూనివర్సిటీలో జరగనున్న దక్షిణ భారత అంతర్ విశ్వ విద్యాలయాల పురుషుల హ్యాండ్‌బాల్ టోర్నీలో పాల్గొననున్నట్లు పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి రఘురామ్ తెలిపారు.

రిటైనింగ్ వాల్‌ను బాగు చేయండి : సత్యబాబు

ప్రజాశక్తి-వన్‌టౌన్: 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు పోతురాజు గుడి వెనుక ఉన్న అడ్డరోడ్డు రిటైనింగ్ వాల్ శిధిలావస్థలో ఉంది. ప్లాస్టింగ్ ఊడిపోయి పెచ్చులు ఊడుతున్నాయి. పడిపోయే ప్రమాదం ఉన్న విషయాన్ని గమనించిన స్థానిక కార్పొరేటర్ బోయి సత్యబాబు ఈ ప్రాంతాన్ని బుధవారం పరిశీలించారు. వెంటనే సంబంధిత మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ రిటైనింగ్ వాల్‌ని వెంటనే పున: నిర్మాణం చేసి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటం

ఏపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, ఇక్బాల్

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటానికి సిద్దంగా ఉంటామని, ఉద్యోగ ప్రయోజనాలే ఏపి ఎన్‌జివో లక్ష్యమని, ఐక్యపోరాటంతోనే సమస్యలు పరిష్కారం అవుతాయని ఏపిఎన్‌జివో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, కార్యదర్శి ఇక్బాల్ తెలిపారు. ఏపిఎన్‌జివో జిల్లా శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఏపిఎన్‌జివో హోమ్‌లో నిర్వహించారు. జిల్లా కార్యవర్గానికి అధ్యక్షులు ఎ.విద్యాసాగర్, కార్యదర్శులుగా ఇక్బాల్ వారి ప్యానల్ అభ్యర్థులు పాత బస్టాండ్ నుండి ర్యాలీగా బయలు దేరి ఎన్‌జివో హోమ్‌కు చేరుకుని ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. కార్యవర్గంలోని ఒక్కొక్క పదవికి ఒక్కొక్క అభ్యర్థి మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో పోటీలో ఉన్న అభ్యర్థులు గెలిపొందినట్లు ఎన్నికల అధికారి బి.జానకి ప్రకటించారు. అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారి ప్రమాణస్వీకారం నిర్వహించారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులను ఉద్దేశించి విద్యాసాగర్, ఇక్బాల్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించి డిఎ, పిఆర్‌సి బకాయి చెల్లింపు జిపిఎఫ్ ఇన్స్యూరెన్స్ సరెండర్ లీవ్ వంటి బిల్లుల చెల్లింపు పై ప్రభుత్వం తాత్సారం చేయడం తగదన్నారు. సిపిఎస్ రద్దుతో పాటు అనేకమైన డిమాండ్‌లు సంవత్సరాలు తరబడి అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం

నూతన కార్యవర్గం

అనుసరిస్తున్న విధానం పట్ల ఉద్యోగుల తీవ్ర నిరాశకు గురవుతున్నారన్నారు.

ఎన్‌టిఆర్ జిల్లా నూతన కార్యవర్గం

ఏపిఎన్‌జివో అసోసియేషన్ ఎన్‌టిఆర్ జిల్లా (పశ్చిమ కృష్ణా) శాఖకు అధ్యక్షులుగా ఏ.విద్యాసాగర్ (ఎన్‌సిసి) కార్యదర్శిగా యండి ఇక్బాల్ (వ్యవసాయ), సహాధ్యక్షులుగా పి.రమేష్ (జలవనరులు), కార్యనిర్వహక కార్యదర్శిగా బివి రమణ (మెడికల్), కోశాధికారిగా బి. సతీష్‌కుమార్ (ఆర్అండ్‌బి), ఉపాధ్యక్షులుగా యం.రాజు బాబు (రవాణా), జి. రామకృష్ణ(పశుసంవర్ధక), ఆర్ శ్రీనివాస్‌రావు (రెవెన్యూ), యం గోపాలకృష్ణ (మెడికల్), సిహెచ్‌వి ఎస్ఎస్ఎన్ కృష్ణమోహన్ (మెడికల్), సంయుక్త కార్యదర్శులుగా సిహెచ్ దిలీప్ (వాణిజ్య పనుల), బివివిఆర్ నాగేంద్రరావు (ట్రెజరీ), డి. విశ్వనాథ్ (రిజిస్ట్రేషన్), వై. రవి (రెవెన్యూ), మహిళా సంయుక్త కార్యదర్శిగా కె. శివలీల (వైద్య ఆరోగ్య)లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారని నూతన కార్యవర్గం పదవీకాలం మూడు సంవత్సరాలపాటు కొనసాగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. నూతన ఎన్నికైన కార్యవర్గానికి ఏపిఎన్‌జివో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు బండి శ్రీనివాసరావు, కె.శివరెడ్డి, ఏపిఎన్‌జివో అసోసియేషన్ మాజీ నేతలు జి.నారాయణరావు, రాజారావు, టి.సత్యనారాయణ, కోనేరు రవి, డి సత్యనారాయణరెడ్డి, బి.ఆనంద్, వి.సూరిబాబు అభినందనలు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.